సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 6, ఏప్రిల్ 2025 | 8 పేజీలు



# కన్నుల పండుగగా భద్రాద్రి సీతారాముల ఎదుర్కోలు ఉత్సవం





భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)- శ్రీరామనవమికి భద్రాద్రి రామయ్య దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి సన్నిధిలో జరుగుతున్న తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టాల్లో ఒకటైన ఎదుర్కోలు మహోత్సవం శనివారం కన్నుల పండువగా జరిగింది. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన రాముల వారికి సుగుణాల రాశి సీతమ్మకు జరిగే కల్యాణ మహోత్సవానికి ఒక రోజు ముందు జరిగే ఎదుర్కోలు వేడుక ఆద్యంతం వైభవోపేతంగా జరిగింది.

2లో





- జనజీవన స్రవంతిలోకి 86 మంది
- వివరాలు వెల్లడించిన మల్టీ జోన్-1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి

2లో

# మావోయిస్టుల "లొంగుబాటు" పర్వం

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)- మావోయిస్టు పార్టీకి చెందిన వారంతా అజ్ఞాతాన్ని వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చేస్తున్నారని మల్టీ జోన్-1 ఐజీపీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం హేమచంద్రాపురంలోని జిల్లా సాయుధదళ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన 86 మంది సభ్యులు, సానుభూతిపరులు లొంగిపోయారని తెలిపారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 224 మంది మావోయిస్టులు లొంగిపోయారని తెలిపారు.

- ముఖ్యమంత్రి ఆమోదం
- మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్‌గా అప్ గ్రేడ్
- అభివృద్ధి దిశగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
- ఫలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ
- దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ
- జాతీయస్థాయిలో భద్రాద్రి కొత్తగూడెనికి ఖ్యాతి
- సీఎం రేవంత్‌కు తుమ్మల ధన్యవాదాలు

## కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం

వివరాలు 2లో..



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మారుస్తున్నట్లు ప్రకటించారు. సీఎం ప్రకటనతో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శ్రమ ఫలించింది. అన్ని సహజ వనరులు మెరుగైన అవకాశాలు ఉన్న మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా అప్ గ్రేడ్ చేయాలని మంత్రి తుమ్మల పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాలు అందచేసిన విషయం తెలిసిందే.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- ఒకరు మృతి... మరొక పరిస్థితి విషమం
- గ్రామంలో సెంటర్ డివైడర్ లేకపోవడంతోనే నిత్యం ప్రమాదాలు
- ఇదే మూలమలుపు వద్ద ఇప్పటివరకు ఎనిమిది మంది మృతి

4లో





## ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలు బ్రాండ్ ప్రచారకర్తగా నాని

ఖమ్మం : ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందిన ఐటిసి లిమిటెడ్ యొక్క ఆశీర్వాద్ మసాలాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి తమ బ్రాండ్ అంబాసిడర్‌గా టాలీవుడ్ నేచురల్ స్టార్ నానిని ఎంచుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఈ బ్రాండ్ తన ప్రాంతీయ ప్రచారంలో భాగంగా "దమ్ముమీదే, స్టార్ మీరే" అంటూ కొత్త టెలివిజన్ వాణిజ్య ప్రకటన (టీవీసీ)ను ప్రారంభించింది.

2లో

## రాములోరి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



4లో



# మినరల్ వాటర్ మోసం

- సరిగా శుద్ధి చేయని తాగునీరు అమ్మకం
- పేరు మినరల్... నీరంతా కెమికల్
- మంచి నీరని.. ముంచేస్తున్నారా..?
- నార్మల్ వాటర్ నే... మినరల్ వాటర్‌గా అమ్మకం
- ఇక గ్రామాల్లో అయితే నీటి శుద్ధి శూన్యం
- వడబోత నీటికే మినరల్ ముసుగు
- సరైన అనుమతులు ఉండవ్, పరిశుభ్రత అసలే ఉండదు
- మారుమూల గ్రామాల నుంచి నగరాల వరకు ఈ నీళ్లకే అలవాటు పడ్డ జనం
- సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు
- కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ : మండలంలో మినరల్ వాటర్ మాఫియా విచ్చలవిడితనం పెరిగిపోతుంది. ఎక్కడికక్కడ మినరల్ వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. తగిన క్లోరోనేషన్, ఫిల్టర్ ఏషియన్, లేకుండా సాధారణ నీటిని మినరల్ వాటర్ పేరిట విక్రయిస్తూ ప్రజల్ని దోచుకుంటున్నారు.

2లో



# కన్నుల పండుగగా భద్రాద్రి సీతారాముల ఎదుర్కోలు ఉత్సవం





మొదటి పేజీ తరువాయి

ఋత్వికులు వేద మంత్రోచ్చారణలు, వేద పండితుల ప్రతి సంభాషణల మధ్య వీనుల విందుగా ఈ పండువ సాగింది. ఆలయ పరిసరాల్లో భక్తుల జయజయధ్వానాలు, శ్రీరామ నామస్మరణలతో ఎదుర్కోలు మహోత్సవం వైభవోపేతంగా కొనసాగింది. ఉత్తర ద్వార దర్శనం ఎదురెదురుగా శ్రీ రాములవారు, సీతమ్మ తల్లి ఆశీనులు కాగా వేదపండితులు, అర్చకులు పోటాపోటీగా వారిని కీర్తించారు.వధూవరుల వంశ కీర్తి ప్రతిష్ఠల్ని వేదపండితులు వివరించారు. చూడచక్కని వాడు ప్రపంచానికి ఆనందం పంచేవాడు రామచంద్రుడని రామయ్య తరఫు పురోహితులు కీర్తించగా సుగుణాల రాశి సీతమ్మ వల్లే రామయ్యకు కీర్తి ప్రతిష్ఠలంటూ సీతమ్మ తల్లి తరుపున అర్చకులు అమ్మ వారిని కీర్తించారు. వేద మంత్రోచ్చారణలు, వేద పండితుల సంభాషణల మధ్య ఈ ఎదుర్కోలు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వధూ వరుల వంశాల విశిష్ఠతను వివరిస్తూ సీతారాముల ఔన్నత్యాన్ని అందరికీ చాటి చెప్పారు. సీతారాముల గుణగణాలను కొనియాడారు. చల్లని సీతమ్మకు చక్కని రామయ్య చక్కని జోడి అని వేద పండితులు సంభాషించారు. వారి జంట కనుల పంట అని సీతారాముల వారిని కొనియాడారు.

# కొత్తగూడంలో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం

మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించి యూనివర్సిటీని మంజూరు చేస్తూ ప్రకటన జారీ చేశారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.సహజ వనరులు, మినరల్స్ ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటుతో అంతర్జాతీయ ఖ్యాతి లభించనుంది. దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ని కొత్తగూడం జిల్లాలో మంజూరు చేయడం ఉమ్మడి జిల్లాకు లభించిన గొప్ప గౌరవంగా చెప్పవచ్చు.

### 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం:

సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపుదిద్దుకోనుంది. అత్యున్నత ప్రమాణాలతో వేలాదిమందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారనుంది. మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడం ద్వారా వేలాదిమంది యువ శాస్త్రవేత్తల ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేయనున్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషిస్తాయి. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల అమలుతో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉంది.

### ఫలించిన మంత్రి తుమ్మల కృషి:

అపర చాణిక్యుడిగా...అభివృద్ధి ప్రదాతగా, విజన్ కలిగిన నేతగా మంత్రి తుమ్మలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేయడం ఆయన నైజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక వ్యవహార శైలి కలిగిన మంత్రి తుమ్మల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి ప్రదాతగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చాలని పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి వినతి పత్రాలు లేఖలు అందించి తన పంతం నెగ్గించుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా, దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. తన అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని ప్రతి అంశాన్ని ప్రతి పనిలో సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### భద్రాద్రికి మహర్దశ...యువతకు ఉద్యోగం:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ పట్టనుంది. మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ గా మార్చి మంజూరు చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. వేలాదిమంది విద్యార్థులు ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రస్థాయిలో ప్రవేశాలు కల్పించే అరుదైన అవకాశం లభించనుంది. దేశంలోని అన్ని రాష్ట్రాల నలుమూలల నుంచి విద్యార్థులకు చదువుతోపాటు ఉపాధి అవకాశాలు లభించాయి.

### ప్రత్యేక వనరులు... దేశ స్థాయిలో ఖ్యాతి:

భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విద్యాలయానికి దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించనుంది. ఇక్కడ బొగ్గుతోపాటు అన్ని ఖనిజాలు ( సహజ వనరుల) ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో ఖనిజనిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరుంది. ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అన్ని అనుకూల వసతులు ఉన్నాయి. నేషనల్ హైవే కి సమీపంలో 300 ఎకరాల్లో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. విశ్వవిద్యాలయానికి సమీపంలో మినీ స్టీల్ ప్లాంట్, నావా లిమిటెడ్ , ఫెరో ఎల్లాయి,ఫెర్రో మెగ్నీషియం, విద్యుత్ ప్లాంట్ ఉన్నాయి. విద్యుత్ ప్లాంట్లు కూడా మరో 300 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతానికి సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డ్, హెవీ వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ఈ ప్రాంతానికి 20 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో ఈ కల నెరవేరనుంది. రోడ్డు మరియు రైలు రవాణా మార్గాలు ఈ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్నాయి. 35 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ప్రవహిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఉండవు. అన్ని అవకాశాలు ఉన్న దృష్ట్యా ఇక్కడ ఎర్త్ సైన్సెస్ విద్యాలయం ఏర్పాటుకు అనుకూల అంశాలుగా ప్రభుత్వం గుర్తించింది.

# ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలు బ్రాండ్ ప్రచారకర్తగా నాని

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ స్పైసెస్ బిజినెస్ హెడ్ పియూష్ మిశ్రా మాట్లాడుతూ జీవితాతీత ఆకర్షణకు చిరునామాగా నిలిచే నాని, ఆశీర్వాద్ మసాలాల యొక్క ప్రధాన విలువలైన ఆకర్షణీయమైన, శక్తివంతమైన, అద్భుతమైన రుచి, పూర్తి స్థాయి దమ్ము ను సంపూర్ణంగా ప్రతిబింబిస్తారన్నారు. తన నటనతో ప్రేక్షకులను నాని ఆకర్షించినట్లే, ఆశీర్వాద్ మసాలాలు ప్రతి వంటకాన్ని శక్తివంతమైన రంగు సాటిలేని రుచితో ఉన్నతీకరిస్తాయన్నారు. ఈ భాగస్వామ్యంతో, బ్రాండ్ ఈ ప్రాంతంలోని వినియోగదారులతో తమ అనుబంధాన్ని మరింతగా పెంచుకోవడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అదే సమయంలో మసాలాల విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోనున్నట్లు వెల్లడించారు. తరతరాలుగా తెలుగు వంటకాలు ఆకర్షణీయమైన రుచులు, సుగంధ ద్రవ్యాలు సిగ్నేచర్ 'తెలుగు కారం'తో వృద్ధి చెందాయని, తమ విస్తృత శ్రేణి అధిక-నాణ్యత, ప్రామాణికమైన మసాలాల ద్వారా ఈ పాకశాస్త్ర వారసత్వాన్ని ఆశీర్వాద్ మసాలా గౌరవిస్తుందన్నారు.

# మావోయిస్టుల "లొంగుబాటు" పర్వం

మొదటి పేజీ తరువాయి




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట 203 మంది, ములుగు జిల్లా పోలీసులు ఎదుట 21 మంది లొంగిపోయారని తెలిపారు. లొంగిపోయిన 86 మంది సభ్యుల్లో నలుగురు ఏరియా కమిటీ మెంబర్ క్యాడర్ సభ్యులు, పార్టీ సభ్యులు అయిదుగురు, పీఆర్సీ కమిటీ సభ్యులు ఎనిమిది మంది, ఆర్పీసీ మిలీషియా సభ్యులు 27 మంది, ఆర్పీసీ డీఎంకేఎంఎస్ సభ్యులు 20 మంది, ఆర్పీసీ సీఎన్ఎం సభ్యులు 13 మందితో పాటు ఆర్పీసీ జీఆర్డీ సభ్యులు తొమ్మిది మందితో పాటు 20 మంది మహిళా సభ్యులు కూడా ఉన్నారన్నారు. మావోయిస్టు పార్టీకి చెందిన కీలక నేతలు కూడా కాలం చెల్లిన సిద్ధాంతాలను వదిలి జనజీవన ప్రవంతిలోకి రావాలని సూచించారు. మావోయిస్టుల లొంగుబాటు చర్యలకు జిల్లా పోలీసు యంత్రాంగం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి విస్తృత ప్రచారం నిర్వహించినట్లుగా తెలిపారు. ఈ ప్రచారంలో భాగంగానే గత నెల మార్చిలో 64 మంది మావోయిస్టులు, అదేవిధంగా శనివారం 86 మంది మావోయిస్టులు, వారి సానుభూతిపరులు లొంగిపోయారని వివరించారు లొంగిపోయిన 86 మందిలో 81 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట, ఐదుగురు సభ్యులు ములుగు జిల్లా పోలీసుల ఎదుట నింగిపోయారని వివరించారు. నిరుపేద ఆదివాసి యువకులు మావోయిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితులై అడవి బాట పడుతున్న సమయంలో వారికి అజ్ఞాతంలో వెళ్లి ఏమి సాధించలేరని చెప్తూ భద్రాద్రి, ములుగు జిల్లా పోలీసులు మాట్లాడి వారిలో నమ్మకం వచ్చేలా కృషి చేశారని తెలిపారు. లొంగిపోయిన వాళ్లందరూ చత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన వారైనప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుపై నమ్మకంతో ఇక్కడ లొంగిపోతున్నారని అన్నారు. లొంగిపోయిన వారందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున నగదు ఇస్తున్నామని అన్నారు. కొందరికి అకౌంట్లో డబ్బులు వేస్తే, మరికొందరికీ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఏరియా కమిటీ మెంబర్లకు ఒక్కొక్కరికి రూ 4 లక్షల చొప్పున రివార్డు, పార్టీ సభ్యులు అయిదుగురికి ఒక్కొక్కరికి రూ 1లక్ష ఇవ్వడంతో మిగిలిన 77 మందికి రూ 25 వేలు ఇచ్చినట్లు వివరించారు. లొంగిపోతున్న మావోయిస్టులకు నగదు ప్రోత్సాహకాలతో పాటు వారి జీవితానికి భద్రత కల్పించే విధంగా పునరావాస, ఉపాధి అవకాశాలను కూడా కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో కొనసాగుతున్న మిగిలిన సభ్యులను కూడా శాంతియుత వాతావరణంలో ఎలాంటి హింసకు తావు లేకుండా వారిని కూడా జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.విలేకరుల సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ములుగు ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ప్రొబేషనరీ ఐపీఎస్ అధికారి రుత్విక్ సాయి కొట్టె, సీఆర్పీఎఫ్ 141 సెకండ్ ఇన్ కమాండెంట్లు కమల్ వీర్, ప్రీతా, 81 బెటాలియన్ సీఆర్పీఎఫ్ సెకండ్ ఇన్ కమాండెంట్ హిమాన్షు, తదితరులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ మోసం

నాణ్యత లేని 20 లీటర్ల నీటిని రూ. 15 రూపాయలు, కూల్ క్యాన్ అయితే 20 రూపాయలు, కొన్ని ప్రాంతాల్లో అయితే 30 రూపాయలకు కూడా విక్రయిస్తున్నారు. వాటర్ ప్లాంట్ నిర్వాహకులు జనాలను దోచుకుంటున్నారు. ప్రతిరోజు కూసుమంచి మండలంలో లక్షల రూపాయల మేర నీటి వ్యాపారం కొనసాగుతున్నప్పటికీ ప్రజారోగ్యం ప్రశ్నార్థకమైంది. వాటర్ ప్లాంట్ నిర్వాహకులు బోరు నీటిని శుద్ధి చేసి క్యాన్లు, బబుల్స్ ద్వారా అమ్ముతున్నారు. ఈ నీటిని జియా లిస్ట్ పరీక్షించి వివరాలను పట్టిక బోర్డులో ఉంచి బ్యాచ్ నెంబరు నమోదు చేయాలి. ఈ నీటిని శుభ్రం చేసిన కేంద్రంలో నుండి మార్కెట్కు పంపాలి. కానీ ఈ పరిస్థితి ఏ ప్లాంట్ లోను లేదు. పై పెచ్చు వాటర్ సరిగా శుద్ధి చేయడం లేదని విమర్శలు కూడా వస్తున్నాయి. ప్రజల వద్ద డబ్బు దండుకోవడానికి 15 రూపాయలు 20, గ్రామీణ ప్రాంతాల్లో కూల్ వాటర్ అయితే 30 రూపాయలకు గా విక్రయిస్తూ జనాలను దోచుకుంటున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. అనుమతులు లేకుండా బోర్లను తవ్వి వాటిని నాణ్యతలేని ఫిల్టర్లతో వడబోసి విక్రయిస్తున్నారు. వీటిపై రెవెన్యూ శాఖ పర్యవేక్షణ అసలు లేదు. ప్రభుత్వ రూపొందించిన వాల్టా వాటర్ ల్యాండ్ అండ్, (టీ) చట్టం కూడా పనిచేయదు.

### వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే:

మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఏడాదికి కనీసం రూ. 10 నుంచి రూ. 15 లక్షలు పెట్టుబడి, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ ( బి ఎస్ ఐ ) నిబంధనలు పాటించడంతోపాటు ఐఎస్ఐ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలి. వారికి ప్లాంట్ యజమానులే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించాలి. నీటిలో మినరల్స్ ఎంత శాతం ఉన్నాయో ఫార్మసిస్ట్ నిర్ధారిస్తారు. కూసుమంచి మండల వ్యాప్తంగా వాటర్ ప్లాంట్లలో ఫార్మసిస్టుల ఊసే లేదు. ప్లాంట్లలో పని చేసే సిబ్బందికి ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలి. ఎవరికైనా అంటువ్యాధులు ఉంటే అక్కడి నీటి ద్వారా ఇతరులకు సోకె ప్రమాదం ఉంది అందుకే వైద్య పరీక్షలు తప్పనిసరి.

### ఫిల్టర్లు మార్చకుండానే....

మినరల్ వాటర్ ప్లాంట్లలో ప్రతి 10 వేల లీటర్ల నీటికి ఒకసారి ఫిల్టర్లు మార్చాలి. యాజమాన్యాలు మాత్రం నెలల తరబడి వీటిని మార్చకుండానే నీటిని సరఫరా చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో బోరు నీరే నేరుగా వినియోగదారులకు అందిస్తున్నారు. ఫిల్టర్లు మార్చకపోవడంతో బ్యాక్టీరియా పెరగటం, నారు వంటివి పేరుకుపోయి ఆ నీరు తాగిన వారు అనారోగ్యం పాలవుతున్నారు.

## కాయగూడెం ఓసి నూతన మేనేజర్‌ను కలిసిన ఏఐటియుసి ప్రతినిధి బృందం



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ఇల్లందు ఏరియా కొయగూడెం ఓసిపిలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కాలరీ మేనేజర్ పేరాల శ్రీనివాస్ ను ఏఐటియుసి ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఏఐటియుసి బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు పలు అంశాలపై మేనేజర్ తో చర్చించారు. కేటిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.మేనేజర్ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి త్వరగతిన అన్ని సమస్యలు పరిష్కరించుటకు హామీ ఇచ్చారని ఏఐటియూసీ ప్రతినిధి బృందం తెలిపింది. ఈ కార్యక్రమంలో పిట్ సహాయ కార్యదర్శి షెక్ సర్వర్, బండి సీతారాములు, సామల శ్రీనివాస్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన దేవాలయాలు

### ఆలయాలకు విద్యుత్ దీపాలతో అలంకరణ, షామియానా ఏర్పాటు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని వివిధ గ్రామాల్లోని దేవాలయాలను శ్రీ సీతారాముల కళ్యాణానికి ముస్తాబు చేస్తున్నారు. శనివారం ఆలయాలకు విద్యుత్ దీపాలతో అలంకరించి, ఆలయ ప్రాంగణాల్లో స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు విచ్చేయనున్న భక్తుల కొరకు షామియానాలు ఏర్పాటు చేశారు. ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆలయ కళ్యాణ మండపాల్లో నిర్వహించనున్నారు. కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తున్నారు.సీతారాముల కళ్యాణం సందర్భంగా భక్తుల కొరకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. స్వామివారి కళ్యాణ మహోత్సవానికి పలు గ్రామాల కమిటీ వారు సర్వం సిద్ధం చేసారు.

## జగ్జీవన్రామ్ సేవలు మరువరానివి

### ఇల్లందు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను శనివారం ఇల్లందు కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు, దళిత బాంధవుడు, సమతవాది, సంఘసంస్కర్త, కులరహిత సమాజం కోసం పాటుపడిన ఆదర్శ నేత జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దంతాల ఆనంద్, పెద్దూరి నర్సయ్య, రవి నాయక్, మామిడి జయప్రకాష్ ,కల్వల సుధాకర్, మారి మురళి తదితరులు న్యాయవాదులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

## ఘనంగా డాక్టర్ బాబుజగ్జీవన్ రావ్ జయంతి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రమైన టేకులపల్లి లో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 118 వ జయంతి ఘనంగా శనివారం నిర్వహించినట్లు పలువురు నాయకులు తెలిపారు. ఏపీఎంకే రాష్ట్ర అధ్యక్షులు మంతెన ప్రభాకర్ మాట్లాడారు. కేంద్ర కార్మిక మంత్రిగా ,1971 రెండో పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రి గా, ఉన్నారన్నారు .ఆ ఫలితంగానే బంగ్లాదేశ్ ఏర్పాటు సుఖము ఏర్పడిందన్నారు. భారతదేశంలో హరిత విప్లవం భారత వ్యవసాయాన్ని, ఆధునికరించడంలో అతను అందించినటువంటి సేవలు అమోఘమన్నారు. వ్యవసాయ మంత్రిగా, ఒకే టైంలో తన రెండు పదవుల పదవి కాలాములో, 1974 కరువు సమయంలో, నారా సంక్షోభాన్ని,నివారించడానికి ప్రత్యేకంగా అదనపు, మంత్రిత్వ శాఖను నిర్వహించడం జరిగిందన్నారు.అటువంటి గొప్ప నాయకుని ,సంఘసంస్కర్త అయినటువంటి, బాబు జగ్జీవన్ రావు వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో గుజ్జునూరి ఏసయ్య , గుజ్జునూరి పవన్ ,కొంగర చంద్రశేఖర్ ,పాయం లెనిన్, ఈసం అభి ,ఈసం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాషా స్మారక స్థూపావిష్కరణ సభను జయప్రదం చేయండి

ఏపూరి వీరభద్రం, కొక్కు సారంగపాణి, రాసుద్దీన్



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఈనెల 15న కొత్తపేటలో జరుగు ఐఎఫ్ టియు జాతీయ ప్రధానకార్యదర్శి,టైల్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అమరుడు పాషన్న స్మారక స్తూపావిష్కరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఇల్లెందుమండల పరిధిలోని రామ్మోహన,ఉషా, కళ్యాణి,రామచంద్ర టైల్స్ ఫ్యాక్టరీలలో కరపత్రాలు ఆవిష్కరించి, జనరల్ బాడీలు నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపూరి వీరభద్రం,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దిన్ మాట్లాడుతూ పాషా జీవితాంతం కార్మికుల హక్కుల సాధనకు,సమస్యల పరిష్కారం కోసం పోరాడారని అన్నారు. ముఖ్యంగా పెంకు పరిశ్రమల కార్మికులకు చట్టబద్ధ వేతనాలు, పిఎఫ్, పండుగ సెలవులు, గ్రాడ్యుటీ,బోనస్ తదితర సౌకర్యాల కొరకు నాలుగుదశాబ్దాల క్రితం యూనియన్ ను స్థాపించి అనేక పోరాటాలు నిర్వహించి హక్కులు సాధించారని అన్నారు.కార్మిక పక్షపాతిక నిజాయితీగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. పాష స్మారకార్థం మైబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో నిర్మాణం చేసిన స్మారక స్థూపాన్ని ఈనెల 15న ఆవిష్కరించడం జరుగుతున్నందున టైల్స్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి శివారపు శ్రీధర్, ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు, మైబాద్ జిల్లా నాయకులు భూక్యా రాము,టైల్స్ కార్మికులు పాల్గొన్నారు.

## కేటిపిఎస్ – 5,6 దశలలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలు



పాల్వంచ, సూర్య(మేజర్‌న్యూస్) పాల్వంచలో కేటీపిఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర రావు ఆధ్వర్యంలో ఎంసిఆర్ హాల్ కేటీపిఎస్ –5 స్టేజిలో బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్న చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సాధారణ దళిత కుటుంబంలో జన్మించి అంచలంచలుగా ఎదిగారన్నారు.అయన తన సుధీర్ఘ రాజకీయ జీవితంలో భారత ఉప ప్రధానిగా, అలాగే ఎన్నో ముఖ్యమైన శాఖల మంత్రి పదవులను నిష్కలంకంగా నిర్వహించారని తెలిపారు. అలాగే వారి జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని, కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధిలో భాగ స్వాములవ్వటమే జగ్జీవన్ రామ్‌కి ఇచ్చే ఘన నివాళి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఈ లు వి.వెంకటేశ్వర్లు, టి సత్య నారాయణ, జి.వి.ధర్మారావు, పి కృష్ణ, బి మోక్షవీర్, డిప్యూటీ సిసిఏ పి రామారావు, ఎస్‌పిఐఫ్ ఆర్ఐ డి కిరణ్, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం రాధా కృష్ణ, ఫైర్ ఆఫీసర్ వై. శ్రీనివాస్,ఇంజనీర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు అలాగే ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేటిపిఎస్ 6వ దశ నిర్మాణ కార్మికులను 'ఆర్టీజన్'లుగా విధులలోకి తీసుకోవాలి





వనమా రాఘవ, కిలారు డిమాండ్..

పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్) – కేటిపిఎస్ 6వ దశ నిర్మాణ కార్మికులను 'ఆర్టీజన్' లుగా కేటిపిఎస్ సంస్థ వెంటనే విధులలోకి తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు వనమా రాఘువేంద్ర, కిలారు డిమాండ్ చేసారు.11 రోజులుగా నిర్మాణ కార్మికులు చేపట్టిన నిరాహార దీక్ష శిబిరాన్ని శనివారం సందర్శించి బిఆర్ఎస్ పార్టీ తరపున వారికి సంఘీభావం, మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6వ దశ నిర్మాణ కార్మికులు చేస్తున్న ఆందోళనలో బిఆర్ఎస్ పార్టీ పాల్గొంటుందని, కేటిపిఎస్ సంస్థతో వనమా కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందన్నారు. కేటిపిఎస్ కార్మికుల సంక్షేమం కోసం గతంలో ఎన్నో ఉద్యమాలు ఆందోళనలు చేశామని, కేటిపిఎస్ 6వ దశ, 7వ దశ నిర్మాణానికి వనమా కృషి మరువలేనిదన్నారు. 2012-2013లో కేటిపిఎస్ నిర్మాణ కార్మికుల కోసం 4 రోజులు 6వ దశ ముందు ఆమరణ నిరాహార దీక్ష చేశామని గుర్తు చేసారు. ఆనాడు నిరాహార దీక్షకు యూనియన్ లకు, అతీతంగా నాకు మద్దతు ఇవ్వడం కేటిపిఎస్ చరిత్రలోనే ఒక కీలక సంఘటనన్నారు. హైదరాబాద్‌లో కెసిఆర్‌ను వనమా కలుస్తున్నారని, కేటిపిఎస్ నిర్మాణ కార్మికుల సమస్యను ఆయనకు వివరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కిలారి నాగేశ్వరరావు, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు పూసల విశ్వనాథం, డిష్ నాయుడు, మల్లెల రవి చందర్, దాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాష్, భూక్య చందు నాయక్, సమ్మయ్య గౌడ్, బి ఆర్ ఎస్ వి పట్టణ అధ్యక్షులు దుర్గాప్రసాద్, జనరల్ సెక్రటరీ కంచర్ల రామారావు, బేతంచెట్టి విజయ్, తెలంగాణ కేటీపీఎస్ సురేష్, ఎంపీటీసీ గురవయ్య, పునుగుల ఉదయ్, కుంపటి శివ, వెంకట్ నారాయణ, కాపు సంఘం ప్రెసిడెంట్ రంగయ్య, పత్తిపాటి శ్రీను, బొల్లేరుగూడెం కోదండరావు, డాక్టర్ మధు, తెలంగాణ నగర్ గిరి, జక్కుల వెంకటేశ్వర్లు, తెలంగాణ రవి, మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, నవభారత్ ఆనంద్, నిర్మాణ కార్మికుల ఆర్గనైజర్స్, వాంగులోత్ హరి రామ్, బి మురళీకృష్ణ, భూక్య లక్ష్మణ్ నాయక్, ఏ చంటి, బద్రు, జమున, కేటీపీఎస్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## కొత్వాల ఆధ్వర్యంలో ఘనంగా జగ్జివన్ రామ్ జయంతి



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– పేద, బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం, వారి బాగోగుల కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, మాజీ ఉప రాష్ట్రపతి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట కలిగిన జగ్జీవన్ రామ్ విగ్రహానికి కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం, దేశ స్వతంత్రం కోసం పోరాడిన ఆదర్శ నేత జగ్జివన్ రామ్ అని అన్నారు. కుల రహిత సమాజం కోసం పాటు బడిన నిజమైన దేశ నాయకులు జగ్జీవన్ రామ్ అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ నాయకులు దండోరా శ్రీను, కాల్వ ప్రకాష్ రావు, కొత్తపల్లి సోమయ్య, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, వై వెంకటేశ్వర్లు, జమ్ముల సీతారాం రెడ్డి, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, దేవి లాల్, భట్టు మురళి, కందుకూరి రాము, ఎస్ కే చాంద్ పాషా, కాపా శ్రీను, ఉండేటి శాంతివర్ధన్, ఎస్ కే బాషా, డిష్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం





### ఒకరు మృతి... మరొక పరిస్థితి విషమం
### గ్రామంలో సెంటర్ డివైడర్ లేకపోవడంతోనే నిత్యం ప్రమాదాలు
### ఇదే మూలమలుపు వద్ద ఇప్పటివరకు ఎనిమిది మంది మృతి



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి... గ్రామస్తులు పోలీస్ కథనం ప్రకారం వివరాయిలా ఉన్నాయి.. తిప్పనపల్లిలోని సుజాత నగర్ రోడ్డు నుంచి జాతీయ రహదారిపై బుల్లెట్ వాహనంపై ఇద్దరు వ్యక్తులు రోడ్ క్రాస్ అవుతుండగా సత్తుపల్లి నుంచి ఆనందగనికి బొగ్గులోడుతో వెళ్తున్న బొగ్గు టిప్పర్ బుల్లెట్ బండిని బలంగా ఢీ కొట్టింది.. దీంతో బుల్లెట్ వెనుక కూర్చున్న దమ్మపేట మండలం గండిగుండ్లపల్లి గ్రామానికి చెందిన ధారబోయిన హరిబాబు (32) ఘటనా స్థలంలోని మృతిచెందగా బుల్లెట్ వాహనం నడుపుతున్న వెస్ట్ గోదావరి జిల్లా ఏలూరు కి చెందిన శెట్టిపల్లి నాగేశ్వరరావు, తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అతన్ని గ్రామస్తుల సహకారంతో చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న చంద్రుగొండ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి పంపించారు. అనంతరం జాతీయ రహదారి పై ట్రాఫిక్ క్లియర్ చేశారు. మృతుడి తండ్రి ధారబోయిన వెంకటేశ్వరరావు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఏఎస్ఐ పాపయ్య విచారణ చేపట్టారు.

**నిత్య ప్రమాదాలపై గ్రామస్తులు ఆగ్రహం...**

తిప్పనపల్లి మూలమలుపు వద్ద నిత్యం ప్రమాదాలు సంభవించి ఇప్పటివరకు సుమారు 8 మంది వరకు మృతి చెందారని అయినా కూడా జాతీయ రహదారి అధికారులకు, ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరిగిన సమయంలో హడావిడి చేసే అధికారులు ఆ తర్వాత ఇటువైపు కన్నెత్తి చూడటం లేదన్నారు. ఇక్కడ జరిగిన ప్రమాదాలతో ఎన్నో కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయాయని అలాగే ఎంతోమంది అంగవైకల్యంగా మిగిలిపోయారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తిప్పనపల్లి గ్రామంలో సెంటర్ డివైడర్ ఏర్పాటు చేస్తే ప్రమాదాలు జరగకుండా ఉంటాయన్నారు. ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం, స్పందించి వెంటనే గ్రామంలో సెంట్రల్ డివైడర్ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా నివారించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో గ్రామస్తులందరం దశలవారీగా ఉద్యమాలు చేపడతామన్నారు.

# శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శనివారం ఒక ప్రకటనలో శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ప్రజల జీవితాలు శుకమయం కావాలని ఆకాంక్షించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవానికి కొత్తగూడెం, పాల్వంచ మీదుగా భద్రాచలం వెళ్లి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్, పోలిసు, ఇతర ప్రభుత్వ శాఖలు తగిన ఏర్పాట్లు చేయాలనీ, రహదారుల వెంట గట్టి బందోబస్తుతోపాటు వాహన రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధాన సెంటర్లలో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించానని గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో జరిగే ఉత్సవ ప్రాంతాల్లో పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యం కల్పించాలని సంబంధిత శాఖలు ఆదేశించానని అందుకు సంబందించిన ఏర్పాట్లు జరిగాయని కూనంనేని తెలిపారు.

# రాములోరి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- స్వామివారి వేడుకలు భక్తులు ప్రశాంతంగా వీక్షించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. శనివారం మిథిలా స్టేడియంలో సెక్టార్ అధికారు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళ్యాణ వేడుకలు ప్రశాంతంగా జరగడానికి సెక్టార్ అధికారులు విధులు అత్యంత కీలకమని తెలిపారు. 6వ తేదీ ఆదివారం ఉదయం 5.30 గంటలకు సెక్టార్ అధికారులు, సిబ్బంది కేటాయించిన సెక్టార్ విధులకు హాజరు కావాలని సూచించారు. సెక్టార్ అధికారులు నిర్వహించే విధులపై క్లారిటీ ఉండాలని స్పష్టం చేశారు. భక్తులు ఒక సెక్టార్ నుండి మరొక సెక్టార్ లోకి రాకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఒక సెక్టార్ నుండి మరొక సెక్టార్ లోకి భక్తులు రావడం వల్ల రద్దీ పెరుగుతుందని భక్తులు ఇబ్బందులు పడతారని అన్నారు. తలంబ్రాలు మిథిలా స్టేడియంలో తలంబ్రాలు ఇవ్వబడవని, తలంబ్రాలు కొరకు పట్టణంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు ద్వారా ఉచిత పంపిణీకి ఏర్పాట్లు చేశామని భక్తులు గమనించి యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. ప్రతి సెక్టార్ లో మంచినీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అలాగే వైద్య సిబ్బంది ద్వారా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భక్తులు అస్వస్థతకు గురైతే తక్షణమే వైద్య సేవలు అందించే విధంగా ఏర్పాట్లు చేశామని అన్నారు. టికెట్ ఉన్న భక్తులను మాత్రమే కళ్యాణ మండపంలోకి అనుమతించాలని, టికెట్ లేకుండా రానిస్తే సెక్టార్ అధికారు లపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఎండ దృష్ట్యా భక్తులకు ఉపశమనం కలగడానికి ప్రత్యేకంగా మిస్ట్ ఫాగర్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డిఓ దామోదర్ సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చలో జోడెన్ ఘాట్‌కు తరలి పోదాం

### ఈసం నరసింహారావు




ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్) - ఈనెల 12, 13,14 తేదీలలో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా, మేరీ మండలం కొమరం భీమ్ యుద్ధభూమిలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఈసం నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లందు మండలంలోని రొంపేడు గ్రామపంచాయతీలలోని సీతానగరం, మామిడిగూడెం, తీగలంచ గ్రామాలలో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహా సభలకు తెలంగాణ రాష్ట్రములోని, అన్నీ జిల్లాల, మండల కమిటీ, డివిజన్ కమిటీ, జిల్లా కమిటీ, అనుబంధ సంఘాలు తుడుందెబ్బ నాయకత్వం హాజరై ఆదివాసీల అస్తిత్వం పై కొనసాగుతున్న దమణ కాండకు వ్యతిరేకంగా పోరాటాలు చేసేందుకు, భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు, రాష్ట్ర మహాసభలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆదివాసీల మనుగడ ను కోల్పోతున్న, తరుణంలో ఆదివాసీల సమూహాన్ని చైతన్య పరిచేందుకు ఈ మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత రాజ్యాంగం లోని ఆదివాసీ హక్కులు,చట్టాలను జి, ఓ లు అమలు జరిగేందుకు దశల వారిగా ఉద్యమాలు కొనసాగించాలని, రాష్ట్రములో ఆదివాసీల భవిష్యత్ తీవ్ర నిరాశ కు గురైందని ఆదివాసీల అభివృద్ధి పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఆదివాసీల భూములు పరాయి కబ్జాలకు గురైనయని, ఆదివాసీలకు విద్యా,ఉద్యోగ,ఉపాధి అభివృద్ధి రంగాలలో ఎలాంటి పురోగతి లేదని,రాజకీయ పార్టీలు కేవలం ఆదివాసీలను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నాయని, రాష్ట్రములోని ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్య లను చట్ట సభల్లో ఏకరువు పెట్టవల్సిన ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలం చెందారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసీల పై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టెందుకు ఆదివాసులు సంసిద్ధం కావాలని సంకల్పిస్తూ జోడెన్ ఘాట్ లో తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ మహాసభ విజయవంతానికి ఆదివాసీ, తుడుం దెబ్బ కార్యకర్తలు అభిమానులు నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి,ఊకే రామనాథం, సువర్ణ పాక నరసయ్య, పాయల్ గోపాల్, కుంజ సంపత్, పూణెం నరసింహారావు, ఈసం కృష్ణ, సువర్ణపాక సంతు,కల్తి వీరస్వామి,తొ లం అనిల్, ఎట్టి బాలకృష్ణ, ఎట్టి వెంకటేశ్వర్లు, కల్తీ సారయ్య, గొగ్గల కృష్ణ, సనప చంద్రయ్య,యూకే నవీన్, యూ కె రామారావు, కోడెపాక కోటయ్య పాల్గొన్నారు.

# బిల్లును వెనక్కి తీసుకోవాల్సిందే..



పాల్వంచ రూరల్, సూర్య(మేజర్ న్యూస్)- ప్రతిపాదిత వక్ఫ్ సవరణ బిల్లును మోడీ సర్కార్ వెంటనే ఉపసంహరించుకోవాలని సీనియర్ జర్నలిస్ట్ యండి. ఉస్మాన్ ఖాన్ విజ్ఞప్తి చేశారు. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు ముస్లింలు శుక్రవారం ప్రార్ధనల అనంతరం మండల పరిధిలోని జగన్నాథ పురంలో చేతులకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఉస్మాన్ ఖాన్ మాట్లాడుతూ దేశ ముస్లిం సమాజం, ప్రతి పక్షాలు, పౌర సంఘాల అభ్యంతరాలను పట్టించు కోకుండా ప్రస్తుత సమావేశాల్లోనే బిల్లును ఆమోదింపజేసుకోవాలని మోడీ సర్కార్ కుట్ర పన్నిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బిల్లును అడ్డుకొని ఆమోదం పొందకుండా చూడాలన్నారు. ఎన్నికల సమయంలో ఈనేతలు ముస్లిం సమాజానికి చేసిన వాగ్దానాలను ఆయన గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ముస్లిం సమాజంలో ఇంత ఆందోళన వ్యక్తమవుతు న్నా ఇంతవరకు చంద్రబాబు తన వైఖరిని స్పష్టంగా ప్రకటించక పోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఏమాత్రం తేడా జరిగినా సుదీర్ఘ దేశవ్యాప్త నిరసనలు, ఆందోళనలు, పోరాటాలకు ముస్లిం సమాజం సిద్ధమై ఉందన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ జబ్బార్ , జమీర్ , షబ్బీర్ , వాజిద్ , యాఖూబ్ , బాజీబాబా, మౌలానా, ఖన్నా,జమాల్ , జానీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజు వేడుకలు అనాధ శరణాలయాల్లో జరుపుకోవాలి

### రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజు వేడుకలను అనాధల మధ్య, అనాధ శరణాలయాల్లో జరుపుకోవాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురం యువకుడు ముత్యాల వెంకటేష్ శనివారం తన పుట్టినరోజు సందర్భంగా మండలంలోని లక్ష్మీదేవిపల్లిలో గల అనాధ శరణాలయంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ పుట్టిన రోజు ఇలా నలుగురితో కలిసి జరుపుకుంటేనే నిజమైన సంతోషమని అన్నారు. కల్లా కపటం లేని అనాధలు మధ్య జరుపుకోవటం ద్వారా వారి సంతోషానికి కారకులై, దేవుని ఆశీస్సులు పొందుతామని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో అనాధ శరణాలయం నిర్వాహకులు ప్రవీణ్, ముత్యాల వెంకటేష్, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, కాపా శ్రీను, ఉండేటి శాంతివర్ధన్, పాండురంగాపురం గ్రామస్థులు బానోత్ శ్రీకాంత్, జక్కుల సురేష్, వంగల రాకేష్, బానోత్ శ్యామ్, నంది వీరభద్రం, ఇట్టబోయిన రాజశేఖర్, తదితరులుపాల్గొన్నారు.

## శ్రీరామనవమి పర్వదినం శుభాకాంక్షలు

ఖమ్మం (సూర్య బ్యూరో): శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా





అయోధ్య, భద్రాచలం (భద్రాద్రి)తదితర ఆలయాలలో జరిగే శ్రీసీతారాముల వారి కళ్యాణ మహోత్సానికి లక్షలాది మంది హాజరై భక్తిప్రపత్తులతో తిలకిస్తారని, దేశవిదేశాలలో కోట్లాది మంది భారతీయులు టీవీలలో వీక్షిస్తారని తెలిపారు."దక్షిణ గంగా నది"గా పిలువబడుతున్న గోదావరి ఒడ్డున ఉన్న "దక్షిణ అయోధ్య"భద్రాద్రి ఆలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత గురించి ఇటీవల తాను పార్లమెంటులో మాట్లాడిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిపోయే భక్తుల సౌకర్యార్థం జిల్లా కేంద్రం కొత్తగూడెం సమీపాన ప్రతిపాదిత గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలని పార్లమెంట్ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరానని ఎంపీ వద్దిరాజు తెలిపారు. శ్రీసీతారామచంద్ర స్వామి వారి కరుణాకటాక్షాలతో తెలంగాణ రాష్ట్రం,ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ 117 జయంతి

### - పూలమాల వేసి ఘన నివాళ్ళులర్పించిన ఎం.ఎల్.ఏ మట్ట రాగమయి, దయానంద్ విజయకుమార్.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్,: జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నమని



కొనియాడారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ లు శనివారం పట్టణంలో బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ను ఘనంగా నిర్వహించారు. స్థానిక బి ఎస్ ఎన్ ఎల్ ఆఫీసు వద్ద గల బాబూ జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి సత్తుపల్లి శాసనసభ్యురాలు డా.మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు పూలమాల వేసి ఘన నివాళ్ళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబం లో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జన్మించారని. ఆయనకు అన్నయ్య సంత్ లాల్ తోపాటు ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారన్నారు.బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొనే వారని, సామాజిక సమానత్వం పై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్, అఖిల భారతీయ రవిదాస్ మహాసభలకు పునాది వేశారని కొనియాడారు.1935 అక్టోబర్ 19న దళితులకు ఓటు హక్కు కోసం హమ్మండ్ కమిషన్ ముందు వాదనలు వినిపించిన ధైర్యశాలి బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. బ్రిటీష్ అధికారులపై అసమ్మతి చర్యలతో 1940లో అరెస్టయ్యారని, రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఆయన పాత్ర ఎనలేనిదన్నారు. దళితుల సామాజిక, రాజకీయ కోసం ఆయన పోరాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీఎస్ఎం ఉపాధ్యక్షురాలు కుమారి,పుర మాజీ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, మాజీ కౌన్సిలర్లు కంటే నాగలక్ష్మి, నాగుల్ మీరా, చల్లగుళ్ళ నర్సింహరావు,కమల్ పాషా, పింగలి సామ్యూల్, దొడ్డా గోపాలరావు, రామ్మోహన్ రెడ్డి, నాగళ్ళ ప్రసాద్, ఆంగోతు రామారావు, జీవన్, వినుకొండ కృష్ణ, టోపి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసుల్లోని నిందుతులకు బెయిల్ కోసం ఫోర్జరీ పత్రాలు సృష్టించిన నిందుతులు అరెస్ట్

### : ఇన్స్పెక్టర్ బాలకృష్ణ

ఖమ్మం (సూర్య బ్యూరో): కీలకమైన జంట హత్య కేసులోని నిందుతులకు బెయిల్ ష్యూరిటీలను కోసం ఫోర్జరీ పత్రాలు సృష్టించిన నలుగురు నిందుతులను ఖమ్మం టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసిన ట్లు ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.

నేలకొండపల్లి మం డలంలో గత ఏడాది డిసెంబర్ నెలలో జరిగిన వృద్ధ దంప తుల హత్యల కేసులో అరెస్ట్ అయి జైల్లో వున్న నిందుత ులకు బెయిల్ ఇప్పించేందుకు నేరపూరిత కుట్రలో భాగం గాఉప్పలచలక పంచాయతీ సెక్రటరీ సంబంధించిన సంత కాన్ని అలాగే పంచాయతీ కార్యాలయం యొక్క ముద్రను ఫోర్జరీ చేసిన నకిలీ ఆస్తి వాల్యుయేషన్ ఫోర్జరీ ష్యూరిటీ లను తయారు చేసి న్యాయస్థానం సమర్పించి తద్వారా గౌరవనీయ న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించారని తెలి పారు. జైల్లో వున్న నిందుతులతో పాటు నలుగురు నిందుతులైన భనోత్ భరత్ (వ్యవసాయం) నూనవత్ రవి (వ్యవసాయం) షేక్. లతీఫ్ (న్యాయవాది) పోట్లపల్లి సురేష్ (స్టాంపుల తయారీ) లను ఉప్పలచలక పంచాయతీ సెక్రటరీ వంకుడోత్ రవితేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందుతులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## విద్యార్థి సర్వతోముఖ అభివృద్ధికి పాఠశాల పునాది

### - పిల్లల్ని సరైన దిశలో ప్రోత్సహించండి

### -బెటాలియన్ కమాండెంట్ పెద్దబాబు

### -విశ్వశాంతిలో 110 మందికి చాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రదానం



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: విద్యార్థి దశలో చదువుతోపాటు వివిధ రంగాలలో రాణించడానికి పాఠశాల పునాదిగా పనిచేస్తుందని గంగారం 15వ బెటాలియన్ దళాధిపతి పెద్దబాబు అన్నారు. స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో 110 విజ్ఞాన శాస్త్ర అంశాలను ప్రధానంగా తీసుకుని 110 మంది విద్యార్థులు 'దూ సంథింగ్' గ్రేట్ పేరిట ప్రదర్శించిన అంశాలు చాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ గుర్తింపు పొందాయి. ఈ సందర్భంగా సంస్థ నుండి వచ్చిన ప్రతిభ గుర్తింపు పత్రాలను శనివారం కమాండెంట్ పెద్ద బాబు, అసిస్టెంట్ కమాండెంట్ రంగారెడ్డి లచే 110 మంది విద్యార్థులకు అందచేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కమాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడ తాయని పేర్కొన్నారు. ఇక్కడ చదువుతోపాటు వేమన శతకం, భగవద్గీత , చేతిరాత, ప్రముఖ దినాలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయం అన్నారు.సహాయ దళాధిపతి రంగారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యక్ష దైవాలు. పిల్లల ముందు గురువులను కించపరచడం మానుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు కలిసి విద్యార్థులను సరైన దిశలో ప్రోత్సహిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఏడాది 62 మంది విద్యార్థులతో " సైంటిఫిక్ ఫ్యాక్ట్స్ ఎక్స్పరిమెంట్స్" అనే అంశంపై తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించటం జరిగిందన్నారు. ఆ స్ఫూర్తితో ఈ ఏడాది ఛాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కొరకు కృషి జరిగిందని అన్నారు. కార్యక్రమంలో బెటాలియన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సాయిబాబా , పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కిష్టారం రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: మండల పరిధిలో కిష్టారం గ్రామం లో రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి



దయానంద్ శ్రీ రామ నవమి పండుగ సందర్భంగా ప్రజలు అందరికి ముందుగా శ్రీ రామ నవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి కిష్టారం గ్రామం లో శ్రీ కోదండ రామాలయం గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం, సత్తుపల్లి పట్టణం, కిష్టారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు...

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

### - సూర్యదేవర సుధాకర్ బాబు

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త , భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని సూర్య



దేవర సుధాకర్ బాబు అన్నారు. దళిత వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు శనివారం నారాయణపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుంటముక్కల వెంకటేశ్వరరావు, కరివేద శ్రీనివాసరావు, సూర్యదేవర వెంకటేశ్వరరావు, రామన జమలయ్య, నర్సింశెట్టి బాబు, పంచాయతీ సిబ్బంది పసుపులేటి బుజ్జి, ఆశా కార్యకర్త రామన సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన సంఘసంస్కర్త

### - ఘనంగా బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... భారతదేశపు మొదటి ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయవేత్త బాబు జగజ్జీవన్ రావు 118 వ జయంతిని పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. అంటరాని వారికి సమానత్వం సాధించడానికి ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా



డిప్రెస్డ్ లీగ్ స్థాపనలో జగజ్జీవన్ రావ్ కీలక పాత్ర పోషించారు. బీహార్ శాసనసభకు ఎన్నికై గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారు. నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వం లో కార్మిక మంత్రిగా రాజ్యాంగ సభలో సభ్యుడిగా పని చేశారు. పెనుబల్లిమండలం వియ్యం బంజర్ గ్రామంలోని తిరువూరు రోడ్డు లోని బాబు జగజ్జీవన్ రావువిగ్రహానికి ఎమ్మార్పీఎస్, వామపక్షాలనేతలు, రాజకీయ, దళిత సంఘాల నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు దళితులకు, అంటరానితనం నిర్మూలనకు ఆయన చేసిన ఉద్యమాలు, సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎస్ నాయకులు కొలిగిపోగు వెంకటేశ్వర్లు, మాలమహానాడు నాయకులు మేకతోట్టి కాంతయ్య, సిపిఎం నాయకులు చలమాల విఠలావు, గాయం తిరుపతిరావు, రాజేశ్వరరావు, భుఖ్య ప్రసాద్, వంగ నిరంజన్, గోపిశెట్టి కుక్కిలిగడ్డ వెంకటేశ్వర్లు, జిజ్జారపు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబూజాగ్జీవన్ రామ్‌కి ఘన నివాళి

**సూర్యా ప్రతినిధి ఖమ్మం**





భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూజాగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా, ఖమ్మం, బైపాస్ రోడ్ లోని వారి విగ్రహానికి పూల మాలతో అలంకరించి, ఘనంగా నివాళులు అర్పించి, వారి గురించి ప్రత్యేక ఉపన్యాసాన్ని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరీ శ్రీనివాస్ రావు శనివారం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు కార్యదర్శి కొణిదేన (బుల్లెట్ )శ్రీనివాస్ , టీజీవోస్ కార్యదర్శి మోదుగు వేలాద్రి , పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఎలమద్ది వెంకటేశ్వర్లు , టీఎన్జీవోస్ అసోసియేసి ప్రెసిడెంట్ కొమరగిరి దుర్గాప్రసాద్ టీఎన్జీవోస్ నాయకులు జైపాల్ టీఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్లు ఎర్ర రమేష్ ,లలిత కుమారి జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్ , హరికృష్ణ కోణార్ బూస చంద్రశేఖర్ పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమళ్ళ శ్రీనివాసరావు ,టీఎన్జీవోస్ నగర అధ్యక్షులు ప్రభాకరాచారి, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యకర్త చింతల నాగేశ్వరరావు అకాల మరణం

**- నివాళులర్పించిన భాగం హేమంతరావు, దండి సురేష్, సిపిఐ శ్రేణులు**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోగల వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త చింతల నాగేశ్వరరావు(45) శనివారం అకాల మరణం చెందాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచాడు. ఇంటికి తీసుకువచ్చిన మృతదేహాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో ఖమ్మం జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, మండల సమితి సభ్యులు దండి రంగారావు, వెంపటి సురేందర్, వెన్నం భాస్కర్, నర్సిరెడ్డి , శాబాదు పెద్ద సైదిరెడ్డి, వెంపటి రాము, యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్ తేజ్, షేక్ అక్రమ్ (చోటు ), రెబ్బగొండ్ల గోపి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం రూరల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోటి రమణ కు పుత్రోత్సవం

**ఖమ్మంరూరల్ సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మం రూరల్ మండలం,పొన్నేకల్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కోటి రమణ & గాయత్రి దంపతులకు ఇటీవల ఖమ్మం లోని హవిషా ఆసుపత్రి నందు కుమారుడు జన్మించగా ఆస్పత్రికి వెళ్లి చిన్నారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా స్వేచ్ఛను కాలరాస్తున్న బిజెపి పాలకులు

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




కట్టు బొట్టు తిండి పూజలపై ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్న బిజెపి పాలకుల అప్రజాస్వామిక విధానాలను తిప్పి కొట్టాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ దేశాన్ని 10 ఏళ్ల గా పదేళ్లగా పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, అప్రజాస్వామిక పాలన సాగిస్తుందని అన్నారు. .బిజెపి విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగరంలో ని ఖమ్మం నగరం 30,31 డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు నిర్వహించిందన్నారు.ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు ఖమ్మం 3 టౌన్ ఏరియా కో-ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన నిరసన కార్యక్రమాలు జరిగాయి. బొమ్మ ఉదయ్ ఆరవపల్లి శివ లక్ష్మీ ఉపేందర్ ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి టెంపుల్ నుండి బోసు బొమ్మ సెంటర్ వరకు ర్యాలీలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు నేతలు డివిజన్ కేంద్రాలలో సభలు నిర్వహించారు .కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సేవ దళ్ అధ్యక్షుడు గౌస్, జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి , ఏ ఎం.సి డైరెక్టర్ జడ్ల సత్యనారాయణ,ఎస్టీ సేల్ నగర అధ్యక్షుడు దేవత శంకర్ నాయక్, ఓ బి సి సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్ కాంగ్రెస్ నాయకులు కన్న%శీ% ప్రసన్న కృష్ణ, గజ్జల వెంకన్న పాలకుర్తి నాగేశ్వరరావు,రసీదు, ఎస్.కే.రజ్జి , బూర్ల లక్ష్మీనారాయణ, మాడిశెట్టి మదన్మోహన్, గేల్లా కృష్ణవేణి నసంశెట్టి భరత్. నక్క నవీన్. దామల్ల సూర్య. సుంచు అన్వేష్. పిల్లిగుంట్ల సాయి. వాసికర్ల గణపతి. పేరం అజయ్. గొల్లపల్లి చక్రపాణి. కంద అనిల్. కుంచపు వెంకటేశ్వర్లు. తూములూరి నరసింహారావు,, దానల వెంకటరమణ, సాది శంకర్, సముద్రాల శీను, పత్తికొండ శీను, కలిమి భద్రయ్య, రసీదు, వెన్నపండు, లింగం పల్లి సైదులు, కైలాసపు వేణుగోపాలు, బొమ్మ నాగార్జున, కొందరుపోలు వీరబాబు, వల్లపు రమేష్ ఎస్.కే యేసు బోయిన శ్రీశైలం, లింగం పల్లి సైదులు ముద్దు కృష్ణ, శ్రీను,, అప్పల రవి టి రాంబాబు తురక వీరభద్రమ్‌పిడుగు మల్లికార్జున్ పిడుగు ఉపేందర్ , నల్లపు శ్రీనివాస్, తదురులు పాల్గొన్నారు.

---

# పెనుబల్లి గౌడ సంఘం నూతన కార్యవర్గం

**- అధ్యక్షులుగా ఈడ కమలాకర్ గౌడ్**

**- జిఒపిఎ జిల్లా ఉపాధ్యక్షులుగా వంగా దామోదర్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**





పెనుపల్లి మండల గౌడ సంఘం సమావేశం వంగ ముత్యాల బంజర్ గ్రామంలో శనివారం వంగ దామోదర్ రావు ఇంటి వద్ద నిర్వహించారు. గౌడ సామాజిక వర్గం అభివృద్ధి, సామాజికంగా, రాజకీయంగా తమ హక్కులను పొందేందుకు ఏకమై పోరాడాలని చర్చించారు. ఈ సందర్భంగా మండల గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌడ సంఘం జిల్లా అఫీషియల్, ప్రొఫెషనల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా వంగ దామోదర్ గౌడ్ నియమితులయ్యారు. అధ్యక్షులుగా ఈడ కమలాకర్ గౌడ్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పొట్లపల్లి కృష్ణ, కాటినేని శ్రీనివాసరావు, డెంకిన వెంకటేశ్వరరావు, పానుగళ్ళ కేశవులు, తీగల వెంకటేశ్వరరావు, మల్లెల రాజా, కార్యదర్శులుగా బొర్రా కనకారావు, కుక్క తిరుపతిరావు, జాయింట్ ట్రెజరర్స్ గా పంది తిరుపతయ్య, పామర్తి అమర్నాథ్, మహిళల సతీష్, వేముల బాబురావు, కొనకళ్ల వెంకటస్వామి, గోదా రాములు, గోదా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులుగా బుర్ర వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, వంగ గిరిజాపతి, చలమాల విఠల్, మల్లెల పుల్లయ్యలు నియమితులయ్యారు. నూతనంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా గౌడ్ సంఘం ఉపాధ్యక్షుడు వంగా చంద్రశేఖర్, కార్యదర్శి సుభాష్ గౌడ్, అధికార ప్రతినిధి బజ్జూరి వంశీ లను నూతన గౌడ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇవివి రమేష్, పంది వెంకటేశ్వరావు, బొర్రా కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వర రావు, వంగ వెంకటేశ్వరరావు హాజర య్యారు.

**ఏదులాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో బాబు**

## జగజీవన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :**





శనివారం బాబు జగజీవన్ రామ్ జయింతి సందర్బంగా ఎదులాపురం మున్సిపల్ కార్యాలయం లోశ్రీ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి గారుపూల మాల తో సత్కరించి వేడుకనిర్వహించి నారు.మున్సిపల్ సిబ్బంది కే. శ్రీధర్ రెడ్డిరెవెన్యూ అధికారి సంతోష్ టౌన్ ప్లానింగ్ అధికారి ఇతర మున్సిపాలిటీ సిబ్బంది హాజరైనారు.ఎదులాపురం మున్సిపాలిటీ కమీషనర్ శ్రీ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కరుణగిరి నుండి మహబుబాద్ క్రాస్ రోడ్డు వరకు మెగా పారిశుద్ధ పనులు నిర్వహించారు.

## చోరీకి పాల్పడిన గుర్తు తెలియని దుండగులు

**- బంగారు ఆభరణాలు చోరీ**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామంలో గుర్తుతెలియని దుండగులు ఇంట్లో చొరబడి చోరీకి పాల్పడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కుప్పెనగుంట్ల గ్రామానికి చెందిన వేమిరెడ్డి నారాయణరెడ్డి అనే రైతు తన కుటుంబంతో కలిసి శుక్రవారం రాత్రి వసారాలో నిద్రించారు. శనివారం ఉదయం నిద్ర లేచి చూసేసరికి తలుపులు తీసి ఉండడం గమనించారు. కంగారుగా లోపలికి వెళ్లి ఇంటిని పరిశీలించగా ఇంటిలో చోరీకి గురైనట్లు గుర్తించారు. బీరువా లాకర్ ని పగలగొట్టి బీరువాలో దాచుకున్న బంగారు ఆభరణాలు నాన్ తాడు, చంద్రహారం, ఉంగరాలు, నల్లపూసల తాడు, చెవి దిద్దులు, ఇతర బంగారు ఆభరణాలు సుమారు 13 కాసులు చోరికి గురైనట్లు వాటి విలువ ప్రస్తుతం రూ. 6.50 లక్షలు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై బాధితులు వియ్యం బంజర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని వాటి సాధనకు ప్రణాళికాబద్ధ కృషి చేయాలి...



**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**
**-పోటీ ప్రపంచంలో ఎవరికి తక్కువ కాకుండా మనకు మనమే పోటీగా రాణించాలి**
**-బీసీ స్టడీ సర్కిల్ ను సందర్శించి, అభ్యర్థులకు పోటీ పరీక్షలపై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పోటీ పరీక్షలలో అభ్యర్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, వాటి సాధన దిశగా పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్, ఖమ్మం బైపాస్ రోడ్ లోని జలగం వెంగళరావు తెలంగాణ బిసీ స్టడీ సర్కిల్ ను సందర్శించారు. గ్రూప్ డి, న్యాయ విభాగం, జూనియర్ లెక్చరర్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు, ఐ.డీ.బి.సి. వంటి వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలి, ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారు





అడిగిన వాటర్ కూలర్స్, స్టడీ చైర్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోటీ పరీక్షలకు సంబంధించి అప్ డేట్ అయిన పుస్తకాలను ఉంచాలని, అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభ్యర్థులతో సమూహంగా కూర్చుని మాట్లాడుతూ .. మన జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను పెట్టుకోవాలని, దాని సాధనకు నిజాయితీగా శ్రమ చేయాలని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సాకులు వెతకకుండా ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటే గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆస్కారం ఉందన్నారు. ఆలోచనతో పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ప్రతి ప్రయత్నంలో గొప్ప స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. మన బాధ్యతలో అనేక ఇబ్బందులు, కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడితే విజయం వరిస్తుందని తెలిపారు. సులభమైన జీవితం ఎవరికి ఉండదని, తేలికగా లభిస్తే దాని విలువ మనకు తెలియదని అన్నారు. సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తి ఇచ్చేవారు ఉన్నారని అన్నారు. తాను చేరుకోని ఉన్నత స్థితిని బిడ్డలు, తన సాధించాలనే కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని ఉద్బోధించారు.చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని, 10వ తరగతి నుంచి తండ్రి తీసుకున్న శ్రద్ధ కారణంగా బాగా చదివానని అన్నారు. డిగ్రీ తర్వాత జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని సివిల్స్ పాస్ అయ్యానని అన్నారు. మనకు ఉన్న సామర్థ్యంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని అన్నారు. మనం గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత సమాజంలోని పదిమందిని ఆదుకొని వారు కూడా ఉన్నతస్థాయికి చేరుకునేలా కృషి చేయాలని అన్నారు మనతో మనం పోటీపడుతూ మన ఉన్నతికి మనమే ముందుకు బాటలు వేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ సందర్శన సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, తదితరులు ఉన్నారు.

---

# మనం ఆశించే మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -విద్యతో జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు**
**-మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్ళాలి**
**-స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మనం ఆశించే మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలనే సూక్తిని బాబు జగ్జీవన్ రామ్ పాటించారని, తన కుమార్తెను ఉన్నత విద్య చదివించారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.శనివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు లతో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహనీయుల జీవితాల నుంచి మనం స్ఫూర్తి పొందేందుకు జయంతి వేడుకలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ప్రస్తుతం మనకు విద్య, ఇతర రంగాలలో అవకాశాలు లభిస్తున్నాయంటే దానికి గతంలో మన పూర్వీకులు చేసిన శ్రమ ఎంతో ఉందని అన్నారు. 80 సంవత్సరాల క్రితం మనకు విద్య అవసరం లేదు, పరిపాలన చేత కాదు వంటి కారణాలు చెబుతూ అనేక రకాలుగా విభజించేందుకు ప్రయత్నం చేశారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి అనేక మంది మహనీయులు, పెద్దలు బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, కుటుంబాల గురించి ఆలోచించకుండా దేశం బాగు కోసమే పని చేశారని అన్నారు. ఎటువంటి పరిస్థితులలో జన్మించినా విద్య ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మహనీయులు నిరూపించారని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు త్రాగునీరు అందించడంలో వివక్షను గమనించి దానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, అన్యాయాన్ని ఎదురించాలని ఆయన మనకు బోధించారని అన్నారు.విద్యతో మంచి ఉపాధిని సంపాదించి ఆర్థికంగా బలోపేతం అవుతూ సమాజంలో మరో నలుగురికి సహాయం చేస్తూ కూడా అన్యాయం ఎదిరించవచ్చని, శాంతి మార్గంలో కూడా వివక్షతను పారద్రోలవచ్చని మన దేశం నిరూపించిందని అన్నారు. మనం ఆశిస్తున్న మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని కలెక్టర్ సూచించారు. బయట చెప్పే సూక్తులను ఇంట్లో పాటిస్తూ ఆనాటి రోజులలో కూతురిని చదివించిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అనే రోజులలో తన కుమార్తెను సివిల్ సర్వీస్ వరకు చదివించారని అన్నారు. మహనీయులు సమాజంలో మార్పు కోసం పని చేశారని, వారిని ఒక వర్గానికి మాత్రమే పరిమితం చేయవద్దని అన్నారు. భారత దేశం ఎదుర్కొన్న ఆహార సంక్షోభ సమయాల్లో హరిత విప్లవం తీసుకుని రావడంలో జగ్జీవన్ రామ్ కృషి ఉందని అన్నారు. నేడు పేదలకు ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తుందంటే గతంలో ఇటువంటి మహనీయులు చేసిన కృషి కారణమని కలెక్టర్ తెలిపారు.సమాజంలో వేల సంవత్సరాల నుంచి అణిచివేతకు గురై వెనుకబడిన వర్గాలకు దేశ సంపదలో మొదటి హక్కు కల్పించి, వారిని ఇతర వర్గాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు వివిధ శాఖలు పని చేస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. దేశంలో ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు సమానంగా అందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. మనం వ్యక్తిగతంగా ఎదగడం ముఖ్యం కాదని, మనం ఎదిగే సమయంలో మరో నలుగురికి తోడ్పాటు అందించాలని, అప్పుడే జీవితానికి ఒక సార్థకత ఏర్పడుతుందని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ బాటలో పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. చిన్న గ్రామంలో జన్మించినా దేశంలో అనేక సంస్కరణలు తీసుకొని రావడంలో కృషి చేశారని అన్నారు. జవహార్ లాల్ నెహ్రూ క్యాబినెట్ లో అతి చిన్న వయస్సులో స్థానం సంపాదించుకున్నారని, 40 సంవత్సరాల పాటు అనేక మంత్రిత్వ శాఖలలో పని చేసి దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగారని తెలిపారు.వ్యవసాయ శాఖ మంత్రిగా పేదల ఆకలి తీర్చేందుకు హరిత విప్లవం తీసుకుని వచ్చారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె లోకసభ స్పీకర్ గా ఉన్న సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రావడం జరిగిందని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల చరిత్ర ప్రతి ఒక్కరికి తెలియజేయాలని జయంతి ఉత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. భవిష్యత్తు తరాలకు మహనీయుల చరిత్ర, ఆశయాలు ఆలోచన విధానం తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా చేశారని, 29 సంవత్సరాల చిన్న వయస్సులోనే శాసన మండలికి ఎంపికయ్యారని, 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు. సుదీర్ఘ కాలం పని చేసి పార్లమెంటరీ వ్యవస్థకు గౌరవం తీసుకువచ్చిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. చిన్నతనం నుంచి అంటరాని తనం వంటి వివక్షత, అవమానాలను ఎదుర్కొంటూ రాజ్యాంగ సంస్థల్లో కీలక పదవులు చేపట్టి అత్యున్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. అంటరానితనం గతంలో చాలా ఉండేదని, మంచి నీరు త్రాగేందుకు దళితులకు ప్రత్యేక కుండలు ఉండేవని, ఇటువంటి దుర్భర పరిస్థితుల నుంచి రాజ్యాంగం కల్పించిన హక్కులు, విద్య, సాంకేతికతల కారణంగా ప్రస్తుతం అందరం సమానంగా ఉన్నామని అన్నారు. దళితుల పట్ల జరుగుతున్న వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. దళితులకు ఆలయాల్లో ప్రవేశాలు కల్పించాలని ఉద్యమాలు చేశారని, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. కార్మిక శాఖ మంత్రిగా పని చేసే సమయంలో కనీస వేతనం చట్టం తీసుకొని వచ్చారని, ఆహార సంక్షోభ సమయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యత తీసుకొని హరిత విప్లవం తీసుకుని వచ్చారని, రైల్వే శాఖ మంత్రిగా అత్యధిక కిలో మీటర్లు రైల్వే లైన్ అభివృద్ధి చేశారని అన్నారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ కన్వీనర్ జమళ్ళముడి దాస్ మహారాజ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బెనారస్ విశ్వ విద్యాలయంలో చదువుకున్నారని తెలిపారు. కార్మికులకు కార్మిక చట్టాలు రక్షణ కల్పిస్తున్నాయంటే దానికి కారణం బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మీ సేవా యూనిట్ల ఏర్పాటును వేగవంతంచేయాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వేలాది మంది నిరుద్యోగులకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లోనీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, గౌరవ అధ్యక్షులు ముడుసు జాకబ్ ప్రతాప్, ఇటికల లత, కో కన్వీనర్ లు, గౌరవ సలహాదారులు, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు

## -చిత్రపటానికి పూలమాల వేసిన కాంగ్రెస్ నేత వెంకటరెడ్డి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**






స్వాతంత్ర సమరయోధుడు,సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు.బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్వతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు.భారత మాజీ ఉప ప్రధానిగా విశిష్ట సేవలు అందించారని,సమ సమాజ స్థాపనకై కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు.అత్యంత పేదరికంలో జన్మించి ఉన్నత స్థాయికి ఎదిగి సుదీర్ఘకాలం దేశ ప్రజలకు సేవలందించారని వెంకటరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలూరు పాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు(వాసు), తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, కొలిపాక వెంకటేశ్వరరావు,పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, రామిశెట్టి నాగేశ్వరరావు, ముత్తినేని గోపి, పాతర్లపాటి సతీష్, గోసు రామకృష్ణ, పురస్తాపురపు శ్రీను, సుందర్ రావు, కృష్ణ, పోతురాజు నరసింహారావు, మిరియాల కిరణ్ కుమార్, మర్రి నరసింహారావు, ప్రవీణ్, భూక్య భద్రం, వెంకటప్పయ్య, మాడుగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**మణుగూరు సూర్య మేజర్ న్యూస్)-**



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ లో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసినివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. అంటరానితనాన్ని, కుల వివక్షకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటం చేశారాని గుర్తు చేశారు. స్వతంత్ర సమరయోధుడుగా, సంఘ సంస్కర్తగా, రాజకీయ వేత్తగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే మహానుభావుడు, దార్శినికుడు బాబూ జగ్జీవన్ రామ్ ని పేర్కొన్నారు. అలాంటి మహానుభావుని ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ పునరంకితం కావడమే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి అని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రామాలయానికి శంకు- చక్రాలు వితరణ..

## -సీతారాముల కళ్యాణానికి ఏర్పాట్లు..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



వైష్ణవాలయాల్లో శంకు చక్రాలు విష్ణుమూర్తికి ఎంతో ప్రీతికరం అవడంతో వాటిని స్వామి వారి ప్రతిరూపాలుగా భక్తులు కొలుస్తారు. శంకు చక్రాలను ఆలయానికి వితరణ చేసిన వారి కుటుంబానికి ఎంతో మేలు జరుగుతుందని భక్తుల విశ్వాసం. మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కోదండ రామాలయానికి ఆలయ చైర్మన్ చిలుకూరు ఉపేందర్ రెడ్డి సరోజినీ దంపతులు రూ 18 వేల విలువగల ఇత్తడి కవచంతో చేయించబడిన శంకు చక్రాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా శనివారం వారు ఆలయ అర్చకులు ముదువర్తి వెంకట నరసింహాచార్యులుకు అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ మాట్లాడుతూ శ్రీరామనవ సందర్భంగా ఆదివారం ఆలయంలో సీతారాముల కళ్యాణం ఎంతో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, గ్రామ ప్రజలు భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని పిలుపునిచ్చారు. రామాలయ అభివృద్ధికి అన్ని రకాలుగా వస్తు నగదు రూపంలో సహాయ సహకారాలు అందిస్తూ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు ఆర్థిక సహాయాలు చేస్తున్న ఆలయ చైర్మన్ ను గ్రామస్తులు అభినందించారు.

# శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు..

## - బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జుబ్బురు రమేష్..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జుబ్బురు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడు అవతరించిన రోజు, సీతారాముల కళ్యాణ మహోత్సవం జరిగిన రోజే శ్రీరామనవమి అన్నారు. ప్రజల ఆంక్షలకు అనుగుణంగా రాజ్యపాలన చేసి శ్రీరాముడు ఆదర్శ పాలకుడై దైవంగా పూజింపబడుతున్నారన్నారు. శ్రీ సీతారాముల స్వామి దీవెనలతో ప్రజలు భక్తులకు శుభాలు కలగాలని అభిలాషించి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

# సంఘసంస్కర్త రాజకీయవేత్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి

## ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం, సూర్య బ్యూరో:**



జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి లో దివంగత నేత భారత ఉప ప్రధాని గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు రాజకీయవేత్త సంఘసంస్కర్త అణగారిన వర్గాల ఆశా కిరణం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు చిత్ర పటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారతదేశంలో అణగారిన వర్గాలకు బడుగు బలహీన వర్గాలకు ఆశా కిరణం లాగా ఎన్నో గొప్ప సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప రాజకీయ వేత్త సంఘసంస్కర్త స్వతంత్ర సమరయోధుడు 40 ఏళ్ల సుదీర్ఘ మంత్రి వర్గంలో పనిచేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఆర్.టి. ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్,కార్పొరేటర్ మలీదు వేంకటేశ్వరరావు,మండడపు లక్ష్మీ మనోహర్,జిల్లా ఓ .బి.సి. సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, నగర ఓ.బి.సి, ఐ ఎన్ టి యు సి , మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, షేక్ అబ్బాస్ భేగ్, లింగాల రవి కుమార్, సంపటం నరసింహరావు, కాళంగి కనకరాజు, నూకారపు వేంకటేశ్వరరావు, పర్వత శ్రీనివాస్,బండి నాగేశ్వరరావు, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,తూములూరి లక్ష్మీ నరసింహరావు, షేక్ రజీ భాయ్, నాళం సతీష్,ప్రతిభారెడ్డి, చంద్రిక, భవాని, జ్యోతి, లక్ష్మీ, బెజ్జం గంగాధర్, భూక్యా సురేష్ నాయక్,జాని, గుడిపూడి వేంకటేశ్వర్లు నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

భారత మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘన నివాళి అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సేవలను గుర్తుచేసుకున్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ... ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని కొనియాడారు.సమసమాజ స్థాపన కోసం బాబూ జగ్జీవన్ రామ్ జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, సిఐలు స్వామి, రమేష్, RI కామరాజు ,సెక్షన్ సూపరిండెట్ జానకి రామ్, ఐటి కోర్ టీమ్ ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



## -పోలీస్ స్టేషన్‌కు తరలింపు...

**చింతకాని సూర్య (మేజర్ న్యూస్):**

మున్నేటీ నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శనివారం చింతకాని తహసిల్దార్ కూరపాటి అనంతరాజు పట్టుకున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా అధిక లోడులతో ఖమ్మం- బోనకల్ ప్రధాన రహదారిపై అక్రమ ఇసుక రవాణా తో వస్తున్న రెండు ట్రాక్టర్లను మండల పరిధిలోని రామకృష్ణాపురం బస్ స్టాప్ సమీపంలో పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం స్థానిక పోలీసుల సహకారంతో పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని ఇసుక అక్రమార్కులను హెచ్చరించారు. ప్రభుత్వ నియమ నిబంధనలను అతిక్రమించి ఎవరైనా ఎంతటి వారైనా అక్రమంగా ఇసుక తోలకాలు జరిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కలవరపెడుతున్న ఆర్టీసీ బస్సుల ప్రమాదాలు

**-ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో మహిళ మృతి**
**- ఇటీవల తరచుగా ఆర్టీసీ బస్సుల ప్రమాదాలు**
**- కారణాలు అన్వేషించి నివారణ చర్యలు చేపట్టాలి**





మృతురాలు బానోతు మారోణి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

ఈ మధ్యకాలంలో ఆర్టీసీ బస్సుల ప్రమాదాలు ప్రయాణికులను కలవర పెడుతున్నాయి. శనివారం మధ్యాహ్నం ఆర్టీసీ బస్సు ఢీకొట్ట దంతో మహిళ మృతి చెందిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుపల్లి మండలం వీఎం బంజర్ గ్రామంలో ఖమ్మం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సత్తుపల్లి నుండి ఖమ్మం వెళుతున్న క్రమంలో వియ్యం బంజర్ బస్టాండ్ లోకి వెళ్లేందుకు రింగ్ సెంటర్లో టర్నింగ్ తీసుకుంటూ రోడ్డు దాటుతున్న మహిళను బలంగా ఢీ కొట్టడంతో ఆ మహిళకు తలకి బలమైన గాయాలు అయ్యాయి. స్థానికులు హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రంజిత్ కుమార్ తీవ్రంగా శ్రమించిన ఫలితం తక్కకపోవడంతో తీవ్రంగా గాయపడిన మహిళ మృతి చెందింది. మృతురాలు పాత కారాయి గూడెం గ్రామానికి చెందిన బానోతు మారోణి (50) గా గుర్తించారు. మృతురాలు గంగదేవి పాడు గ్రామంలోని తన కుమార్తెతో కలిసి కొత్తగూడెం వెళ్లి తిరుగు ప్రయాణంలో వియ్యం బంజర బస్టాండ్ లో దిగారు. అనంతరం కుమార్తె గంగ దేవి పాడు వెళ్ళగా మృతురాలు కూరగాయలు కొనుక్కుందామని రింగ్ సెంటర్ లో రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై వియ్యం బంజర పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఇటీవల జరుగుతున్న ఆర్టీసీ బస్సుల ప్రమాదాలు ప్రయాణికులను కలవరం పెడుతు న్నాయి. ఇటీవల కాలంలో కొణిజర్ల వద్ద రాజధాని ఎక్స్ప్రెస్, కొత్త లంకపల్లి వద్ద సూపర్ లగ్జరీ బస్సు, కల్లూరు వద్ద పల్లె వెలుగు, వియ్యం బంజర్ లో శనివారం జరిగిన బస్సు ప్రమాదాలలో కొందరు ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్ర గాయాల పాలయ్యారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షిత ప్రయాణం అన్న నమ్మకం ప్రజల్లో ఇప్పటికీ మిగిలే ఉంది. కానీ ఈమధ్య జరుగుతున్న ఆర్టీసీ బస్సుల ప్రమాదాలు ప్రయాణికులను ఒకింత కలవరానికి గురి చేస్తున్నాయని స్థానిక ప్రజ లు, ప్రయాణికులు చర్చించుకుంటున్నారు. ఆర్టీసీ బస్సుల ప్రమాదాలకు గురికాకుండా ప్రమాదాలకు గల కారణాలు అన్వేషించి ప్రమద నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

# 2కే రన్ - ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఈనెల 7 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అనగా సోమవారం ఆరోగ్య దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సత్తుపల్లి అధ్యక్షుడు ప్రముఖ కంటి వైద్యులు కట్టా శివాజీ శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం 2కే రన్ నిర్వహిస్తున్నామని, ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు పాత బస్టాండ్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కల్లూరు ఏసిపి అని శెట్టి రఘు, మున్సిపల్ కమిషనర్ నరసింహం లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని అన్నారు. 2కే రన్ లో పాల్గొనేవారు తప్పనిసరిగా తెల్లని టీ షర్ట్ ధరించాలని, విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ బహుమతి 1000,ద్వితీయ బహుమతి800, తృతీయ బహుమతి 600 రూపాయల నగదు పారితోషకం అందిస్తామని వారు తెలియజేశారు. మెడికల్ అసోసియేషన్ బాధ్యులు ఉదయం తెలిపిన సమయానికి అందరూ చేరుకొని విజయవంతం చేయాలని కోరారు. మిగిలిన వివరాలు కొరకు 8333911345 ఈ నెంబర్ కు సంప్రదించాలని అన్నారు.

# అంటరానితనం నిర్మూలనకు కృషిచేసిన సంఘసంస్కర్త

**- ఘనంగా బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

భారతదేశపు మొదటి ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయవేత్త బాబు జగజ్జీవన్ రావు 118 వ జయంతిని పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. అంటరాని వారికి సమానత్వం సాధించడానికి ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా డిప్రెస్ట్ లీగ్ స్థాపనలో జగ్జీవన్ రావ్ కీలక పాత్ర పోషించారు. బీహార్ శాసనసభకు ఎన్నికై గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారు. నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వం లో కార్మిక మంత్రిగా రాజ్యాంగ సభలో సభ్యుడిగా పని చేశారు. పెనుబల్లిమండలం వియ్యం బంజర్ గ్రామంలోని తిరువూరు రోడ్డు లోని బాబు జగజ్జీవన్ రావువిగ్రహానికి ఎమ్మార్పీఎస్, వామపక్షాల నేతలు, రాజకీయ, దళిత సంఘాల నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు దళితులకు,



అంటరానితనం నిర్మూలనకు ఆయన చేసిన ఉద్యమాలు, సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎస్ నాయకులు కొలిగిపోగు వెంకటేశ్వర్లు, మాలమహానాడు నాయకులు మేకతోట్టి కాంతయ్య, సిపి ఎం నాయకులు చలమాల విఠ్రావు, గాయం తిరుపతిరావు, రాజే శ్వరరావు, భుఖ్య ప్రసాద్, వంగ నిరంజన్, గోపిశెట్టి కుక్కలిగడ్డ వెం కటేశ్వర్లు, జిజ్జారపు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళలకు రూ, 36 వేల విలువైన చీరలు పంపిణీ



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 5 :**

పట్టణంలో గల విజ్ఞాన్ విద్యానికేతన్ లో శనివారం రిటైర్డ్ ఉద్యోగి ఎస్.కె అబ్దుల్ లతీఫ్ ఆధ్వర్యంలో ఎస్సై దిద్దుపుడి హరిత చేతుల మీదుగా నిరుపేద ముస్లింలకు రూ, 36000 విలువైన చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎస్ఐ హరిత మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలనే తపన ఉన్న లతీఫ్ నిరుపేద మహిళలకు వృద్ధులకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు ముందుగా విజ్ఞాన్ స్కూల్ యాజమా న్యం ఎస్సై హరితను శాలువాలతో ఘనంగా సత్కరించారు కార్యక్ర మంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షులు వేల్పుల కృష్ణయ్య ఎస్ డి అమిరుద్దీన్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కావేటి కృష్ణయ్య విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ ఎస్ కే ఇస్మాయిల్ పాల్గొన్నారు.

# జిళ్ళచెరువు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం: అంజయ్య..

**-జిళ్ళచెరువు గ్రామంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు..**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జీళ్ళచెరువు గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెండ్ర అంజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు అన్నారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామం లోని శివాలయం బజార్ లో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈజీఎస్ పథకం నుంచి మంజూరు చేసిన రూ.5లక్షలతో నూతన సీసీ రోడ్డుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకు స్థాపన చేశారు. ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనం తరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ వచ్చిన ఏడాదిలోనే రూ.1కోటి వ్యయంతో సీసీ రోడ్లు, రూ.5.36కోట్లతో బీటీ రోడ్లు మంజూరు చేశామని తెలిపారు. కాంగ్రెస్ వచ్చిన అతి కొద్ది నెలల్లోనే ఇన్ని సీసీ రోడ్లు వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మా గ్రామానికి ఇంత అద్భుతంగా నిధులు మంజూరు చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో జీళ్ళచెరువు గ్రామాభివృద్ధి కోసం పనిచేస్తామని, పదవుల కోసం కాకుండా కేవలం గ్రామం కోసం, గ్రామస్తుల కోసం పని చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జీళ్ళచెరువు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, గోపాగాని వీరబాబు, బాలబోయిన శ్రీనివాస్, దేవాలయ డైరెక్టర్ లు రామడుగు నాగేశ్వరరావు, గుమ్మడెల్లి వెంకన్న, కత్తి శ్యామ్, బెజవాడ శ్రీకాంత్, పెండ్ర ప్రసాద్, గ్రామస్థులు మామిళ్ళపల్లి రామాచారి, అప్పారావు, ముద్రబోయిన ఉపేందర్, పోతురాజు, ముద్రబోయిన రామన్న, నాగేశ్వరరావు, పెండ్ర నాగేష్, గుమ్మడెల్లి నరేష్, గుమ్మడెల్లి వెంకన్న, జల్లి వెంకన్న, గుమ్మడెల్లి వీరబాబు,గుమ్మడెల్లి గణేష్, గుమ్మడెల్లి ఉపేందర్, పెండ్ర కుమార్, పెండ్ర ఎర్రయ్య, పెండ్ర రవి, మదూరి లింగయ్య, ముద్రబోయిన గోపి, అర్చకులు చిలకమర్రి సీతారామానుజ చార్యులు, స్వామినాథ్, ముడంబ శ్రీమన్నారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు..

# బాబు జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళులు అర్పించిన కోటపాటి రుక్మారావు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



భారత ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం (బి) ఖమ్మం నందు వారి చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వసతిగృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం అని, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు నాలుగో తరగతి సిబ్బంది తిరుపతిరావు, నరేష్, విజయ్, వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా బాబు జగజ్జివన్ రావు జయంతి వేడుకలు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి మండల ఎంపీడీవో ఆఫీసులో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ అండ్ రైతు కమిషన్ సభ్యులు శ్రీరామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారు ఈ సందర్భంగా వారు బాబు జగ్జీవన్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా వారు ఈ దేశానికి వారు చేసిన సేవలను కొని యాడారు ఈ దేశానికి ఉప ప్రధానిగా మరియు స్వతంత్ర సంగ్రావ ంలో వారు చేసిన పోరాటాలనుమరియు అట్టడుగు వర్గాల వారిని అభ్యున్నతికి వారు చేసిన కృషి కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీందర్ గారు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, సూపరైంట్ గారు ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి గారు, సీనియర్ అసిస్టెంట్ సాంబశివరావు మాజీ ఉప సర్పంచ్ లు ఆజ్మీర్ అర్జున్,అజ్మీర రాందాస్ నాయక్, దేవుళ్ళ రామకృష్ణ,భూక్య సీతారాముల నాయక్, అజ్మీరలక్ష్మణ్ నాయక్, దొడ్డి గార్లసుందరం, బండి నరసింహారావు, కొర్ర రాములు, తంగళ్ళపల్లి తిరుపతయ్య లావుడియా వినోద్, గుండ్ల రమేష్ పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలను గుర్తించి భారతరత్న ఇవ్వాలి

**– తెలంగాణ హక్కుల దండోరా (టీ ఎం హెచ్ డి ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**





భారత దేశ మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావు సర్కిల్ యందు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది . ఈ సందర్భ ంగా తెలంగాణ హక్కుల దండోరా (టీ ఎం హెచ్ డి ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి కులరహిత సమాజం , సామాజిక న్యాయ సాధన కోసం కృషి చేసిన మహానీయుడని కొనియాడారు .డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలను గుర్తించి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న , జిల్లా కమిటీ నాయకులు కొండ వెంకన్న , చెరుకుపల్లి చిన్నభద్రయ్య , రాజేష్ తదితరులు పాల్గొన్నారు .

## శ్రీరామనవమి వేడుకలకు సిద్ధమైన బురాన్ పురం భక్తాంజనేయ స్వామి దేవాలయం

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**



శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని బురాన్ పురం భక్తాంజనేయ స్వామి దేవాలయం ముస్తాబయింది. ఆదివారం శ్రీరామనవమి సందర్భముగా సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఉదయం 10 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 6 గంటలకి స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచేందుకు పల్లకిని సిద్ధం చేశారు. శ్రీ సీతా రామచంద్రస్వామి వారి కళ్యాణాన్ని పురస్కరించుకొని సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షములు పొందాలని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్, కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ కోరుతున్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళి అర్పించిన

**– పిఆర్టియు టి ఎస్ ఖమ్మం జిల్లా కమిటీ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



మాజీ ఉప ప్రధాని, మానవతావాది, సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషిచేసిన గొప్ప చైతన్య మూర్తి, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు,, ప్రముఖ పార్లమెంటేరియన్, హరిత విప్లవ రూపశిల్పి, 118 వ జయంతిని పురస్కరించుకొని పిఆర్టియు ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఘన నివాళి అర్పించింది. స్థానిక బైపాస్ రోడ్డులోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి ఆశయా లను, త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అంటరానితనాన్ని రూపుమా పడం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని రెండుసార్లు జైల ుకు వెళ్లారని గుర్తు చేసుకున్నారు. రక్షణ శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా,కార్మిక శాఖ మంత్రిగా గొప్ప సంస్కరణలు తీసుకొచ్చి అన్ని వర్గాలకు సమానత్వ హక్కులు కల్పించిన గొప్ప మహా మనీషి అని గుర్తు చేసుకున్నారు. అర్ధ శతాబ్దం పైగా పార్లమెంటేరియన్ జీవితం గడిపి 30 సంవత్సరాలు క్యాబినెట్ మంత్రిగా పనిచేసిన ప్రపంచ రికార్డు తన సొంతం చేసుకున్నారని గుర్తు చేసుకున్నారు. వారి ఆశయాలు తరతరాలకు మార్గదర్శకత్వం, ప్రేరణ, స్ఫూర్తిదాయకమని వేనోళ్ళ కొనియాడారు. కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు శ్రీ యలమద్ది వెంకటేశ్వర్లు (వై.వి) గిల కత్తుల వెంకటరమణ, రెబ్బ శ్రీనివాస్, కె.వి రమణ, రాయల నరసింహారావు, విజయ అమృత్ కుమార్, కట్ట శేఖర్, రత్న కుమార్, లింగం సతీష్, రవి కిరణ్, గోపాలకృష్ణ, కేశవరావు, తొర్తి సురేష్, రంగిశెట్టి రమేష్, ఆంజనేయులు, పుసులూరి శ్రీనివాస్, రామ్మోహన్, తేజావత్ వెంకన్న,మంగీలాల్, బిక్షం, సహదేవ్, మజీద్, బత్తుల, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యపడుతుంది

**– బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



అట్టడుగు, వెనుకబడిన వర్గాలకు రాజకీయ,ఆర్థిక అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి తప్ప మరి ఏ పార్టీకి సాధ్యపడదని, అంటరానితనంతో, సమాజానికి దూరంగా విసిరి వేయబడ్డ దళితుల ను అక్కున చేర్చుకొని ఉన్నత స్థానాలను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందని మల్లి బాబు యాదవ్ అన్నారు.

శనివారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దళిత కులంలో జన్మించి, దళితుల అభివృద్ధి కోసం నిత్యం కృషి చేశారని, మన దేశ ఉప ప్రధానిగా, వివిధ శాఖలకు కేంద్రమంత్రిగా వ్యవహరించారని, జ్యోతిరావు పూలే అడుగుజాడలలో , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తో పాటు అట్టడుగు వర్గాల అభివృద్ధికి కృషిచేసి కేంద్రంలో ఉన్నత స్థానాన్ని అలంకరించి, రాజ్యాంగ నిర్మాతగా, ప్రపంచ దేశాలలో సైతం వీరిద్దరూ అనుసరించిన విధానాలే మార్గదర్శకాలు అయ్యాయని, ఇంత గొప్పవారిగా తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యపడుతుందని మల్లిబాబు యాదవ్ తెలిపారు. అదే రాజ్యాంగాన్ని ఈరోజు మార్చాలని ప్రయత్నిస్తున్న పాలకులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య, భూక్య నాగేంద్రబాబు బాదావత్ నాగరాజు పాటిబండ్ల ప్రసాదు, గుగులోతు రవి నరేష్,మేకల మహేష్ బాబు, ఉబ్బని నాగార్జున వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధి విద్యతోనే సాధ్యం

**– విలువలతో కూడిన విద్యను అందించడం ఎంతో అవసరం**

**–జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ**

**కామేపల్లి, సూర్య మేయర్ న్యూస్**




విద్యారంగంలో రాణిం పుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రమైన కామేపల్లి లో అమిరినేని ఎడ్యుకేషనల్ సొసైటీ గీతాంజలి విద్యాల యంలో వార్షికోత్సవ వేడుకల ను ఆ విద్యాలయం అధినేత అమిరినేని దయానంద్ ఆధ్వ ర్యంలో విద్యార్థులు,వారి తల్లి దండ్రులు,ఉపాధ్యాయుల భా గస్వామ్యంతో శనివారం ఘ నంగా నిర్వహించారు.ఈ వేడు కల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని డిఈ ఓ సత్యనారాయణ మా ట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదలతో విద్యారంగంలో రాణించి ఉత్తమ ఫలితాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపుని చ్చారు.గీతాంజలి విద్యాల యంలో విద్యార్థులకు క్రమ శిక్షణతో విలువలతో కూడిన విద్యను అందించి స్ఫూర్తిదా యకంగా నిలవడం, ఉత్తమ ఫలితాలను సాధించి జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపును పొందటం గర్వకారణం అన్నా రు.కరస్పాండెంట్ అమిరినేని దయానంద్,ఉపాధ్యాయుల బృందంను అభినందించారు. విద్యార్థుల ప్రతిభ పాటవాల ను, సామర్థ్యాలను సాధించ డం సైతం ప్రశంసనీయమన్నా రు.నేటి సమాజంలో విలువల తో కూడిన విద్యను విద్యార్థుల కు అందించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఎంతై నా ఉందన్నారు.విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘాటించారు.వివిధ పోటీల్లో గెలుపొందిన సీనియర్ జర్నలిస్ట్ షేక్ ఇబ్రహీం– సాజిదా బేగం దంపతుల కుమార్తె షేక్ సల్మా తోపాటు పలువురు విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. వారి ప్రతిభను ప్రశంసించా రు.పండుగ వాతావరణంలో నిర్వహించిన విద్యాలయం వార్షికోత్సవ వేడుకల్లో విద్యా ర్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు,సాంస్కృతిక కార్యక్ర మాలు ప్రతి ఒక్కరినీ ఎంతగా నో అలరించాయి.ఈవేడుకల్లో ఫెమ కన్వీనర్ మువ్వా శ్రీనివా సరావు, ట్రస్మా స్టేట్ వ్యవస్థాప క అధ్యక్షులు కేశ వీరన్న, ట్రస్మా స్టేట్ జనరల్ సెక్రెటరీ ఐ వి రమ ణ, ట్రస్మా జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు, ట్రస్మా జి ల్లా కార్యదర్శి నాయుడు వెంక టేశ్వరరావు, జిల్లా కోశాధికారి ఎం.నసరయ్య,జిల్లా ఉపాధ్య క్షులు కే.వెంకటేశ్వరరావు, వెం కమరాజు, ఉపాధ్యాయులు ఏ.రామారావు,జి.రమేష్,గ్రా మ పెద్దలు భాగం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారు పేరు గ్లోబల్ రెయిన్ బో స్కూల్..







**-డాక్టర్ బిఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాంలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి.**
**-మువ్వన్నెల జెండా ఉంచా రహే హమారా..లో వీచే వాయువునవుదాం...**
**-చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి మీ ఊరికి, పేరెంట్స్, స్కూల్ కి కీర్తిప్రతిష్టలు తీసుకు వచ్చే విధంగా కృషి చేయాలి..**
**-కూసుమంచిలో మెట్రోపాలిటన్ నగర కార్పొరేట్ విద్యను అందిస్తున్న ఇర్షాద్ సేవలు అభినందనీయం..**
**-గ్లోబల్ రెయిన్ బో స్కూల్ స్టూడెంట్స్ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి..**
**-ప్రతీ స్టూడెంట్ కి గెలుపు తథ్యం. కొన్ని సందర్భాలలో మలుపులు ఉంటాయని ఆ మలుపు గెలుపుకు పునాది కావాలి.**
**-కూసుమంచి నా ఊరే.. మా నాన్నగారు ఇక్కడే జన్మించారు..,-పిల్లలకు నచ్చిన సబ్జెక్ట్స్, నచ్చిన క్రీడలకు పేరెంట్స్ అడ్డుచెప్పవద్దు..**
**-విద్యనభ్యసించే స్టూడెంట్స్ భవిష్యత్లో సమాజానికి తోడ్పాటును అందించే విధంగా కృషి చేయాలి.**
**-మతసామరస్యానికి పెంపొందించేలా పిల్లల. తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి....., -ఉర్రూతలూగించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు...**
**-గ్లోబల్ రెయిన్ బో గ్లోబల్ ఉత్సవ్ వార్షికోత్సవ సభలో డాక్టర్ కూరపాటి ప్రదీప్..**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

క్రమశిక్షణకు మారు పేరు గ్లోబల్ రెయిన్ బో పాఠశాల అని, ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో గల గ్లోబల్ రెయిన్ బో పాఠశాల గ్లోబల్ ఉత్సవ్ వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆనాడు విధిదీపాల క్రింద కూర్చుని చదివి భారత రాజ్యాంగ నిర్మాత అయినారని, వీధిదీపాల క్రింద కూర్చుని చదివే స్థితి నుంచి వెలుతురుని పంచే ఎల్ ఈ డి కాంతిలో మన పిల్లలు చదువుకుంటూ ఉన్న పరిస్థితిని. మనం చూస్తున్నాం అని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను, సైకిల్ పై పేపర్ వేసిన దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకుని విద్యలో ముందుకు సాగాలని డాక్టర్ కూరపాటి ప్రదీప్ ఉద్ఘాటించారు.
చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించి తల్లిదండ్రులకు, గ్రామానికి , పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.. చదువుతో పాటు క్రీడలలో విద్యార్థులు భాగస్వామ్యం అయినపుడే శరీర సౌష్టవంతో పాటు ఆరోగ్యానికి ఈ క్రీడలు ఎంతో దోహద పడతాయని ఆయన అన్నారు. క్రీడాకారులు ఎక్కడా కూడా ఆత్మహత్యలకు పాల్పడిన దాఖలాలు లేవని, విద్యతో పాటు స్పోర్ట్స్ తప్పనిసరి అని ఆయన వ్యాఖ్యానించారు.. కూసుమంచిలో మెట్రోపాలిటన్ నగరాలలో అందుబాటులో వున్న కార్పొరేట్ విద్యను ఇక్కడ అందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ ఇర్షాద్ సేవలు అభినందనీయమన్నారు. గ్లోబల్ రెయిన్ బో స్కూల్ విద్యార్థులు భవిష్యత్లో ఉన్నత శిఖరాలను అధిరోహించి తాను విద్యను అభ్యసించిన స్కూల్ గ్లోబల్ రెయిన్ బో అని గర్వంగా చెప్పుకోవాలని కోరారు..ప్రతి ఒక్క విద్యార్థికి గెలుపు తథ్యమని, కొన్ని సందర్భాల్లో మలుపులు ఉంటాయని ఆ మలుపు కూడా గెలుపుకు పునాది కావాలని ఆయన అన్నారు..కూసుమంచి నా ఊరేనని నా తండ్రి ఇక్కడే జన్మించారని ఆయన తన స్వగ్రామాన్ని గుర్తు చేశారు..తల్లితండ్రులు ఇంటర్ విద్యలో తమ పిల్లలకు నచ్చిన కోర్స్ ని నచ్చిన క్రీడలలో వారికే ప్రాధ్యాన్యత ఇవ్వాలని, వారి విద్యా ఇష్టాలకు అడ్డు చెప్పవద్దని ఆయన అన్నారు. విద్యనభ్యసించే స్టూడెంట్స్ భవిష్యత్లో తమ భవితవ్యాన్ని నిర్దేశించుకుని వారి కుటుంబంతో పాటు సమాజానికి తోడ్పాటును అందించే విధ% శీ%గా కృషి చేయాలని సూచించారు. కూసుమంచి 1000 మంది విద్యార్థుల సంఖ్యకు పైగా , గరిష్ఠ ఉత్తీర్ణత ఫలితాలు హర్షణీయమన్నారు. ఇంతమంది విద్యార్థులకు క్రమశిక్షణతో చదువు చెప్పడం ఆశామాషి కాదని, నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయిలచేత స్కూల్ ని నిర్వహించడం కూడా కత్తిమీద సాములాంటిదేనని ఆయన అన్నారు.. తాను చిన్న పిల్లల వైద్యుడిని కాబట్టి చిన్నారుల మైండ్ సెట్, సైకాలాజీ తనకు తెలుసునని పిల్లల మనస్తత్వానికి తగినట్లుగా పేరెంట్స్ వ్యవహరించినప్పుడే మిశ్రమ ఫలితాలు వస్తాయని అన్నారు. ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులు వారి జీతం కోసం పని చేయడం లేదని నెలకు జీవితాలు అందించేందుకు శ్రమిస్తున్నారని ఆయన అన్నారు.. ఇక్కడ నెలకు విద్యను బోధించే ఉపాధ్యాయులకు డిగ్రీలు ఉన్నాయి.. హైదరాబాద్, ఖమ్మం వేరే ప్రాంతాల స్కూల్ లకు విద్యా సేవలను అందించవచ్చు కానీ, గ్లోబల్ రెయిన్ బో పాఠశాల యాజమాన్యం విద్యా వ్యవస్థ నిబద్ధతను చూసి యాజమాన్యంతో తాము కూడా విద్యా బోధనలో విశేష సేవలు అందిస్థాం అంటూ ఇక్కడే వారి సేవలను అందించడం మాటల్లో చెప్పలేనిదన్నారు. పిల్లల తల్లిదండ్రులే మొదటి గురువులు అని పేర్కొన్నారు పిల్లల ఆలన పాలనతో పాటు వారికి విద్యాబుద్ధులు నేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే క్రమంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు.. జీవితంలో స్థిరపడాలంటే నాలుగు స్తంభాలు ఉన్నాయని ఆనందం,ఆరోగ్యం, ఆర్థికం, అభిమానం అని ఇవినాలుగు సంపాదించినప్పుడే సమాజంలో గౌరవంతో పాటు సముచిత ప్రాధాన్యత దక్కుతుందని ఆయన అన్నారు... ఇక్కడ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి తమ సంతకమే సెలబ్రిటీ ఆటోగ్రాఫ్ గా మారాలని ఆ దిశగా నేటి విద్యార్థులు రేపటి భావిభారత ప్రయోజకులుగా తీర్చిదిద్దబడాలని అన్నారు.. డబ్బు వెనక మీరు పరిగెత్త వద్దని, ఏదైతే మీరు లక్ష్యాలు ఎంచుకున్నారో.. ఆ లక్ష్యాలకు చేరువైనప్పుడే... ఆడబ్బే... మీవెంట పరుగులు తీస్తుందని ఆయన అన్నారు.కుళ్ళు కుతంత్రాల వ్యవస్థకు చరమీయతం పాడేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఇప్పటినుంచే లోక జ్ఞాన పాటలు బోధించాలని ఆయన సూచించారు.. తాను చదువుకునే రోజుల్లో తనకు కులం గురించి తెలియదని, తన కులం ఏంటో తెలియకుండానే నా విద్యాభ్యాసాన్ని పూర్తి చేశానని, కుల మతాలకు అతీతమైన సమాజంలో తాను పెరిగానని...అదేవిధంగా ఈ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు మతసామరస్యం వెల్లి విరిసే విధంగా తోడ్పాటు అందిస్తే ఆరోగ్యవంతం మైన సమాజాన్ని నిర్మించ వచ్చునని ఆయన పేర్కొన్నారు.. ఈ పాఠశాలలో అన్ని మతాలకు చెందిన





సాంస్కృతిక కార్యక్రమాల నృత్యాలను రూపొందిస్తూ చిన్నారుల వేషధారణలు చూస్తుంటే భారతదేశం గర్వించేలా ఇక్కడ కార్యక్రమాలు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి అతిషయోక్తి లేదని తాను ప్రత్యక్షంగా చూసిన భావోద్వేగాన్ని మీతో పంచుకుంటున్నాని ఆయన అన్నారు.పాఠశాల యజమాని ముస్లిం అని, తన తన ప్రియ మిత్రుడు జర్నలిస్ట్ ఖదీర్ కూడా ముస్లిమేనని, కుల మతాలకు అతీతంగా ఈ సమాజంలో మెలిగిప్పుడే ఆరోగ్యకరమైన సమాజం డెవలప్ అవుతుందని ఆయన అభివర్ణించారు.
ప్రస్తుత సమాజంలో మీ పిల్లలు ఎదిగి ఉన్నత స్థాయిలో నిలిచి పలువురికి తోడ్పాటు అందించినప్పుడు వచ్చే కిక్కు మరేందులోనూ రాదని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న కూసుమంచి మండల కేంద్రంలో ఇంతటి ఖ్యాతి కలిగిన గ్లోబల్ రెయిన్ బో విద్యా సంస్థ సేవలు కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థలకు దీటుగా ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన అన్నారు..ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అధ్యాపకులకు ఆయా విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు చేసిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు.తొలుత ఎల్ కేజీ, యూకేజీ, ఫస్ట్, సెకండ్ క్లాస్ చిన్నారుల నృత్యాలు ఆధ్యాంతం ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల యాజమాన్యం ఇర్శాద్ ఆద్వర్యంలో జరిగిన వార్షికోత్సవ సభలో జిల్లా ట్రెస్మా అధ్యక్షులు జి.కాంతారావు, ట్రెస్మా రాష్ట్ర నాయకులు కే.శశిధర్ రెడ్డి,రామచంద్రయ్య , జిల్లా కోశాధికారి నాసరయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ రెడ్డి , పాలేరు డివిజన్ ప్రెసిడెంట్ బి.శివకృష్ణ, పాలేరు డివిజన్ సెక్రటరీ బి.శ్రీనివాస్, ఖమ్మం నగర కార్యదర్శి శ్రీకాంత్ , నగర కోశాధికారి సూరిబాబు, జేవిఆర్ కాలేజీ ఫౌండర్ ప్రెసిడెంట్ రమేశ్ లతో పాటు గ్లోబల్ రెయిన్ బో స్కూల్స్ ఇంచార్జ్ జాహ్నవి, పాపారావు , నరేంద్ర వర్మ, అకాడమీక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ , గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ సయ్యద్ ఖదీర్ లకు శాలువాలతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు దుర్వాసాగర్ మాధవ్ చౌదరి, జానీ పాషా , యాకేష్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

# మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



మాదిగల 30 సంవత్సరాల వర్గీకరణ కలను నెరవేర్చినందుకు ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసి.వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో ఖమ్మం పట్టణం రస్తోగి నగర్ లో సీట్లు పంచి విజయోత్సవ ర్యాలిని నిర్వహించారు.ఈ సందర్భంగా తొలితరం ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత, తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని, మాదిగ ప్రజల ఆకాంక్ష మేరకు వర్గీకరణ చట్టం ఇచ్చి తెలంగాణ ప్రజల రుణం తీర్చుకున్నది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీకి దళితులైన మాదిగలంతా మద్దతుగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జే ఏ సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టే గురుమూర్తి మాదిగ, జిల్లా విజయ్, వేల్పుల మురళి, కమలమ్మ ,సులోచన, మేరమ్మ, ప్రమీల, చంద్రమ్మ,రస్తోగి నగర్ మాదిగ ప్రజలు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. “శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి, మంచి నీతి జీవనానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో శ్రీరాముని జీవితం ఒక గొప్ప మార్గదర్శకమని శాంతి, సహనం, విశ్వాసం, కష్టనష్టాలను అధిగమించే స్థైర్యం వంటి విలువలను శ్రీరాముని జీవితం మనకు నేర్పుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పర్వదినం ప్రజలందరికీ సంతోషం, ఆయురారోగ్యం, శాంతి, ఐశ్వర్యాలను అందించాలని ఆకాంక్షిస్తూ, రామ నామ స్మరణ మనల్ని ధర్మపథంలో నడిపించే శక్తిని ఇస్తుందన్నారు. “ప్రతి ఒక్కరికి న్యాయం, సమానత్వం కలిగే రామ రాజ్యం లాంటి పాలన అందాలని ఆయన ఆకాంక్షించారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామ నవమిని జరుపుకోవాలని, ప్రజలందరికీ ఈ పర్వదినం శుభ ఫలితాలను అందించాలని కోరుకుంటున్నాని నామ తెలిపారు.

# "బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి"

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

ఎమ్మెల్సీ %డ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గారి ఆదేశానుసారం, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, జోహార్ డాక్టర్ జగ్జీవన్ రావు అంటూ నినాదాలు చేస్తూ, ఘనంగా నివాళులర్పించారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర వహించిన జగ్జీవన్ రామ్ అనంతరం అనేక రాజకీయ పదవులను చేపట్టి, పాఠశాల దశ నుండి ఉన్నత చదువులు వరకు కుల వివక్షత వ్యతిరేకంగా పోరాడి, కేంద్రంలో అనేక మంత్రి పదవులు చేపట్టి ఈ దేశానికి ఉపప్రధానిగా పనిచేసిన ఆయన ఆదర్శప్రాయుడిగా ప్రజల్లో చిరకాలం నిలిచారన్నారు. నేటి రాజకీయాల్లో ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు కొనియాడారు. చదువుకుంటూ స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న ఆయన్ని మహాత్మా గాంధీ అనేక ఉద్యమాల సందర్భంగా ఆయన్ని అభినందించారు, పాఠశాలలో ఓ రోజు ఈయన ప్రసంగానికి ప్రభావైతులైన మదన్ మోహన్ మాలవ్య హిందూ బెనారస్ యూనివర్సిటీలో ఉన్నత స్థాయి చదువులను చదివించారని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్,



సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, నేలకొండపల్లి పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, ఖమ్మం నగర కార్పొరేటర్ షేక్ మక్బుల్, దండా జ్యోతి రెడ్డి, మాజీ నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు హెచ్ ప్రసాద్, నాయకులు బంక మల్లయ్య, వీరభద్రం, చెరుకుపల్లి బిక్షం, కోటి అనంత రాములు, మాటేటి కిరణ్, నెమలి కిషోర్,ఆరంపల వీరభద్రం, కోడి వీరబాబు, సైదా హుస్సేన్, కంచర్ల పుల్లారావు, మాధవి ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, మరియు షేక్ షకీనా, వీరేంద్ర, పల్లా రాజశేఖర్, నారమళ్ళ వెంకన్న, వీరేందర్,ఉస్మాన్, తదితర నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

# బియ్యం పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

**-దుకాణం కు వచ్చిన కార్డుదారులను తిప్పి పంపొద్దు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ చౌకదుకాణాలలో బియ్యం పంపిణీ లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని నేలకొండపల్లి తహశీల్దార్ జె. మానిక్ రావు హెచ్చరించారు. మండల తహశీల్ కార్యాలయంలో శనివారం డీలర్ల తో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ సక్రమంగా నిర్వహి చాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే సహించేది లేదన్నారు. ప్రతీ కార్డుదారులు కు బియ్యం పంపిణీ చేయాలని అన్నారు. దుకాణం సమయం పాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. బియ్యం కోసం వచ్చిన వారిని రేపు, ఎల్లుండి అంటూ తిప్పితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. డీలర్ల పై ఫిర్యాదులు వచ్చేలా పని చేయకండి అన్నారు. దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని..చిన్న పొరపాట్లు ఉన్న చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. దుకాణం ముందు నోటీస్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. బియ్యం పంపిణీలు జిల్లాలోని నేలకొండపల్లి మండలం ఆదర్శంగా ఉండేలా నిర్వహణ జరగాలని అన్నారు. ఈ సమావేశంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు,బి రవి, డీలర్ల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావు 118వ జయంతి ఘనంగా నిర్వహించిన

**-దళిత బహుజన సంఘ నాయకులు, -భారత దేశ ఉపప్రధానిగా జగ్జీవన్ సేవలు మరువలేవు**

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పగికత్తుల ఈదయ్య మాదిగ**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో పొట్టి శ్రీరాములు సెంటర్లో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ 118 వ జయంతి దళిత బహుజనల సమక్షంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పగికత్తుల వినయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పగిడికత్తుల ఈదయ్య మాదిగ మాట్లాడుతూ... భారతదేశ పరిపాలనలో అనేక మంత్రి పదవులు 40 సంవత్సరాలు నిర్వహించి... అవినీతి లేని నాయకుడుగా నిలిచాడని తెలియజేశారు. ఏ శాఖ నిర్వహించిన శాఖకి వన్నెతెచ్చారని అన్నారు. భారత దేశ ఉప ప్రధానిగా అనేక సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు. ప్రజల మేలుకొరకు ప్రభుత్వాన్ని గుర్తించడంలో బాబు జగ్జీవన్ రావు కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర నాయకులు కాసాని నాగేశ్వరరావు



గౌడ్, పీహెచ్పీఎస్ బీసీ జిల్లా నాయకుడు కట్టెకోల వెంకటేశ్వర్లు గౌడ్, ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి జిల్లా నాయకులు పి బాలస్వామి,వడ్లమూడి వెంకటేశ్వర్లు,తోళ్ల సురేష్, మండల నాయకులు నేలకొండపల్లి టౌన్ అధ్యక్షుడు గుండెపొంగు శ్రీకాంత్, వివిధ పార్టీల నాయకులు పగిడి కత్తుల నాగేశ్వరరావు,బోల్లికొండ వెంకట్ నారాయణ, మాదాసు ఆదాము,పగిడి కత్తుల సాలయ్య,మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగజీవన్ రామ్ సేవలు మరువలేనివి లింగాల రవికుమార్




**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఖమ్మంలో జరిగిన జయంతి ఉత్సవాలలో లింగాల రవికుమార్ పాల్గొని జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా లింగాల రవికుమార్ మాట్లాడుతూ దేశ ఉప ప్రధానిగా రక్షణ శాఖ కార్మిక శాఖ వ్యవసాయ శాఖ కమ్యూనికేషన్లు రైల్వే శాఖ మంత్రిగా దేశానికి ప్రజలకు ఎనలేని సేవలు అందించారని లింగాల రవికుమార్ కొనియాడారు

# ఘనంగా త్రివేణి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు







**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ప్రీ ప్రైమరీ మరియు ప్రైమరీ విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు పాఠశాల యాజమాన్యం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించినట్లు త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. సాయంత్రం సూర్య తేజ ప్రైమ్ హోటల్ లో జరిగిన ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాధవరావు గారు మరియు 5వ తరగతి చదువుతున్న విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో ప్రముఖ ప్రొఫెసర్ ఎస్ ఆర్ ఎండ్ బి జి ఎన్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి సర్వేశ్వరరావు హాజరయ్యారు ముఖ్యఅతిథి మాట్లాడుతూ చిన్నపిల్లల మనసు ఎంతో సున్నితమైందని ఆ మనసును కష్టపెట్టకుండా మానసిక ఒత్తిడికి దూరంగా ఆడుతూ పాడుతూ నేర్చుకునే లాగా ఒత్తిడి లేని విద్యను అందించాలని సూచించారు అంతేకాకుండా తల్లిదండ్రులు తమ విలువైన నాణ్యమైన సమయాన్ని పిల్లల కోసం కేటాయించాలని మానవ సంబంధాలు నైతిక విలువలు చిన్నప్పటి నుంచే బోధించాలని ఈ బాధ్యత ఉపాధ్యాయుల పైన తల్లిదండ్రుల పైన ఎంతో ఉందని సూచించారు కేజీ విద్యను పూర్తి చేయడానికి సహకరించిన ఉపాధ్యాయులను అభినందించారు ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నారాయణ జమ్మిబండ క్యాంపస్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**







నారాయణ జమ్మిబండ క్యాంపస్ లో ప్రిన్సిపాల్ రేఖ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ వేడుకలు అంబరా న్నంటాయి . ఈ వేడుకలో చాంప్స్ విద్యార్థులకు మరియు కిడ్స్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఏజీఎం రాంకీ విచ్చేసి పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు . ఆయన చిన్ననాటి నుండే పిల్లలకు ఇలాంటి వేడుకల వల్ల సృజనాత్మకత మరియు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్ ఐ క్రాంతి కుమార్ , హెచ్ ఆర్ సతీష్ , హై స్కూల్ కో ఆర్డినేటర్ ప్రవీణ్ , చాంప్స్ కో ఆర్డినేటర్ వినోద , కిడ్స్ కో ఆర్డినేటర్ నీలిమ , ఏ డి షరీఫ్ , చాంప్స్ వీపీ అష్రఫ్ , కిడ్స్ వీపీ అనూష , ఏఓ నరసింహారావు , తల్లితండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

# పెద్దల బియ్యం పేదలకు ఉచితంగా ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ - ఎమ్మెల్యే మట్ట

**- సన్న బియ్యంతో వండిన ఆహారాన్ని స్వయంగా రుచి చూసిన ఎమ్మెల్యే మట్ట దంపతులు .**
**- గ్రామాన్ని దత్తత తీసుకుని మరింత అభివృద్ధి చేస్తాం ..... డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
శనివారం మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి పంచాయతీలో గల సత్యెంపేట గ్రామంలో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. అనంతరం సన్న బియ్యంతో వండిన ఆహారాన్ని స్వయంగా రుచి చూశారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి మాట్లాడుతూ పెద్దల బియ్యం పేదలకు ఉచితంగా ఇస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల జీవితాల్లో సంతోషం నిపాలనే లక్ష్యంతో రేషన్ షాపుల ద్వారా ఉచితంగా పేదలకు సన్నబియాన్ని పంపిణీ చేస్తున్నారన్నారు. సన్న బియ్యంపై అవగాహన రాహిత్యంతో ప్రజలు ఉండకూడదనే ఉద్దేశ్యంతో , వారికి అవగాహన కల్పించాలని లక్ష్యంతోనే తాము సన్నబియ్యంతో వండిన ఆహారాన్ని స్వయంగా రుచి చూసామని అన్నం అద్భుతంగా ఉందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సన్న బియ్యంపై ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులందరూ పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్యులు బట్టి, తుమ్మల,పొంగులేటి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు.

**సత్యెంపేట గ్రామాన్ని దత్తత తీసుకుంటాం**
గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం సత్యెంపేట గ్రామాన్నివభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో తాము ఓటు వేయమంటూ గ్రామస్తులు కూర్చున్నారని. వారిని కలిసి తాము హామీ ఇచ్చామని, మా మాటలకు విలువ నిచ్చిన వారు తమకు అత్యధిక మెజారిటీ అందించారని, వారికి ఇచ్చిన మాట ప్రకారం గ్రామాన్ని దత్తత తీసుకుని మరింత అభివృద్ధి చేస్తామని దయానంద్ వారికి మాటిచ్చారు. త్రాగునీరు, అంతర్గత రోడ్లు, విద్యుత్ తదితర సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఎం.ఎల్.ఏ డా. మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ కి ధన్యవాదాలు తెలిపారు.

**మొదటి సారి సందర్శించిన ఎం.ఎల్.ఏ**
ఇన్ని సంవత్సరాల రాజకీయ చరిత్రలో మా కోయ గ్రామాలకు వచ్చి, మా ఇళ్ళల్లో కూర్చొని, మేము వండిన అన్నం తిన్న ఎం.ఎల్.ఏ లేరని ,మొదటి సారి మా గ్రామాన్ని సందర్శించింది మీరు మాత్రమేనని కొనియాడారు. మా అందరితో కలిసి తినటం మా జీవితం లో మరచిపోలేమని ఆనందం వ్యక్తం చేశారు. ఎం.ఎల్.ఏ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అన్ని ప్రజలకు అందుతాయని, త్వరలో ఇందిరమ్మ ఇల్లు కూడా నిర్మాణం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చలగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, భత్తుల భరత్, విరివాడ అజయ్, మల్లూరు దిలీప్, బడే మియా, బాజీ సత్యం పేట గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టి యు సి ఐ ఖమ్మం జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 5 :**
టి యు సి ఐ ఏరియా కమిటీ సమావేశం కల్లూరు లో బి సత్యం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న మాట్లాడుతూ టి యు సి ఐ ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభ ఈ నెల 13-04-2025 న వైరా కామిశెట్టి వారి కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రారంభో పన్యాసం టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం అన్న, ప్రధాన వక్తలు టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎల్ పద్మ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గోగినపల్లి వెంకటేశ్వరరావు పాల్గొంటారని ఈ మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాట్లాడారు ఈ సమావేశంలో ఖమ్మంజిల్లా నాయకులు యస్ సీతారాములు, కే పుల్లారావు, టి యు సి ఐ ఏరియా కమిటీ నాయకులు జె మాల్యాద్రి, యం నాగేశ్వరావు, టీ మాధవరావు, పి పిచ్చయ్య, యం వెంకటేశ్వరావు , లచ్చిరాం పాల్గొన్నారు.

# భూ మాఫియా ఆటలు సాగవు

**-చట్టాన్ని గౌరవిస్తూనే రైతుల పక్షాన పోరాటం,-రైతులను మోసం చేస్తే అనుభవించక తప్పదు**
**-పుట్టకోట సభలో కూనంనేని, -పాల్గొన్న పొన్నం, బాగం, చోటేబాబా తదితరులు**







**ఖమ్మం సూర్య ప్రతినిధి :**
సాగు చేసుకునే రైతులకే భూమి దక్కాలని చారిత్రిక పోరాటం నిర్వహించిన ఖమ్మంజిల్లా గడ్డ మీద భూ మాఫియా ఆటలు సాగవని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. విలువైన భూములు కాజేసేందుకు దొడ్డిదారి ప్రయత్నాలు చేస్తే తరతరాలుగా భూమిని సాగు చేసుకుంటున్న రైతులు సహించబోరని ఆయన తెలిపారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని పుట్టకోటలో ల్యాండ్ మాఫియా సుఫారీ గ్యాంగులతో భూ ఆక్రమణలకు పాల్పడడాన్ని నిరసిస్తూ శనివారం భూ కబ్జా వ్యతిరేక సభను సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ రైతాంగాన్ని భయభ్రాంతులకు గురి చేయడం ద్వారా విలువైన భూములను ఆక్రమించాలని ప్రయత్నిస్తే సిపిఐ – సహించబోదన్నారు. తనతో కొంత మందితో కలిసి ఫోటో దిగి దానిని చూపి ప్రజలను వంచించాలని చూస్తున్నా మాఫియా పద్ధతి మార్చుకోకపోతే తగినవిధంగా సమాధానం చెప్పక తప్పదన్నారు. తెలంగాణ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ చేయించుకోరని ఒప్పంద పత్రాలు, గ్రామపెద్దల సమక్షంలో రాసుకుని –అనుభవదారు కాలంలో పేరు చేర్చుకుంటారని సాంబశివరావు తెలిపారు. దీనిని సాకుగా చూపి కొందరు మాఫియాలా తయారై రాష్ట్ర వ్యాప్తంగా సమస్యాత్మక భూములపై కన్ను వేసి ఆక్రమించుకుంటున్నారని ఆ క్రమంలోనే పుట్టకోటకు ఓ గ్యాంగ్ మాఫియా వచ్చిందని భూ ఆక్రమణలకు పాల్పడుతుందని కూనంనేని –తెలిపారు. వెలుగుమట్ల రెవెన్యూలో ఎస్కె జానిమియా కుటుంబానికి చెందాల్సిన భూమి చెందే వరకు సిపిఐ అండగా నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాముల పేరు మీద వేలాది ఎకరాలు ఉన్నాయని వాటిని ఎప్పుడో పేదలకు విక్రయించారని దశాబ్దాలు గడిచిన తర్వాత ఇప్పుడు పచ్చటి పల్లెల్లో చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. రౌడీయిజంతో రైతులపై గెలిచిన దాఖలాలు చరిత్రలో ఎక్కడ లేవన్నారు. భూమి కోసం నిలబడ్డ రైతులకుమద్దతుగా నిలబడాల్సిన అవసరం, ఆవశ్యకత రైతులుగా ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పుట్టకోట భూ వివాదంలో ఉన్న ల్యాండ్ మాఫియా జిల్లాలో పలు చోట్ల భూ ఆక్రమణలకు పాల్పడిందని దీనిపై న్యాయపరమైన పోరాటం చేస్తామన్నారు. దున్నే వానికే భూమి దక్కాలని చారిత్రక పోరాటం నిర్వహించిన కమ్యూనిస్టు పార్టీ ఇప్పుడు, ఎప్పుడు రైతుల పక్షానే నిలబడుతుందని కూనంనేని స్పష్టం చేశారు.

**-చట్టం వేరు– న్యాయం వేరు : పొన్నం**
భూ చట్టాల విషయంలో చట్టం వేరు, న్యాయం వేరని అనేక దశాబ్దాలుగా భూమిపై ఆధారపడి జీవిస్తున్న వారికి భూమి దక్కేలా న్యాయం ఉండాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు కోరారు. తెలంగాణలో పాసుపుస్తకం కోసం మాత్రమే ఇటీవల ప్రయత్నం చేస్తున్నారని ఎప్పుడు ఎవరు భూమి కొనుగోలు చేసినా రిజిస్ట్రేషన్ ఆలోచనే ఉండేది కాదన్నారు. 13 ఏళ్ల భూమి సాగు చేసుకుంటే సాగు చేసిన వారికే భూమి దక్కుతుందని చట్టంలో ఉందని కానీ మూడు తరాలుగా వెలుగుమట్లకు అండగా నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో జమీందార్లు, జాగీర్ దార్లుదశాబ్దాలు గడిచిన తర్వాత ఇప్పుడు పచ్చటి పల్లెల్లో చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు.రౌడీయిజంతో రైతులపై గెలిచిన దాఖలాలు చరిత్రలో ఎక్కడ లేవన్నారు. భూమి కోసం నిలబడ్డ రైతులకుమద్దతుగా నిలబడాల్సిన అవసరం, ఆవశ్యకత రైతులుగా ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పుట్టకోట భూ వివాదంలో ఉన్న ల్యాండ్ మాఫియా జిల్లాలో పలు చోట్ల భూ ఆక్రమణలకు పాల్పడిందని దీనిపై న్యాయపరమైన పోరాటం చేస్తామన్నారు. దున్నే వానికే భూమి దక్కాలని చారిత్రక పోరాటం నిర్వహించిన కమ్యూనిస్టు పార్టీ ఇప్పుడు, ఎప్పుడు రైతుల పక్షానే నిలబడుతుందని కూనంనేని స్పష్టం చేశారు.
చట్టం వేరు– న్యాయం వేరు: పొన్నంభూ చట్టాల విషయంలో చట్టం వేరు, న్యాయం వేరని అనేక దశాబ్దాలుగా భూమిపై ఆధారపడి జీవిస్తున్న వారికి భూమి దక్కేలా న్యాయం ఉండాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు కోరారు. తెలంగాణలో పాసుపుస్తకం కోసం మాత్రమే ఇటీవల ప్రయత్నం చేస్తున్నారని ఎప్పుడు ఎవరు భూమి కొనుగోలు చేసినా రిజిస్ట్రేషన్ ఆలోచనే ఉండేది కాదన్నారు. 13 ఏళ్ళ భూమి సాగు చేసుకుంటే సాగు చేసిన వారికే భూమి దక్కుతుందని చట్టంలో ఉందని కానీ మూడు తరాలుగా వెలుగుమట్ల రెవెన్యూలోని సర్వేనెం 205 లో సాగు చేసుకుంటున్న రైతుల వద్ద నుంచి భూమి ఎలా తీసుకుంటారని ఆయన ప్రశ్నించారు. పోరాటాల గడ్డ మీద కబ్జాలు చెల్లవని కబ్జాలకు వ్యతిరేకంగా సిపిఎం నిలబడుతుందన్నారు. పుట్టకోట రైతుల న్యాయమైన పోరాటానికి సిపిఎం మద్దతునిస్తుందన్నారు.

**కబ్జాలకు కాంగ్రెస్ వ్యతిరేకం: చోటేబాబా**
కబ్జాలకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమని కాంగ్రెస్ నాయకులు చోటేబాబా తెలిపారు. మాఫియా గ్యాంగులను అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భూ సమస్యలు ఉన్నాయనే కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చిందని ఆయన తెలిపారు. బలవంతంగా భూ ఆక్రమణలకు పాల్పడితే సహించేది లేదని ఆయన తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ చిన్న చిన్న భూ సమస్యలు, సర్వే నెంబర్లలో తేడాలు ఉన్నాయని భూ ఆక్రమణలకు పాల్పడితే రైతులు సహించబోరన్నారు. నిజాం కాలంలో భూ సర్వే జరిగిందని ఇప్పుడు సమగ్ర భూ సర్వే నిర్వహిస్తే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. అనుభవదారులకు హక్కు కల్పించాలని హేమంతరావు డిమాండ్ చేశారు. ఏవో హక్కులు కాగితాల మీద చూపి భూమి తన సొంతమంటే చెల్లదని ఆయన స్పష్టం చేశారు. అనుభవదారులకు దక్కేంత వరకు సిపిఐ పోరాటం కొనసాగుతుందన్నారు. దున్నే వానికే భూమి దక్కాలని పోరాడిన సిపిఐ పుట్టకోట భూ విషయంలోనూ రైతులకు అండగా నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, ఎస్ జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాస్, పగడాల మల్లేష్, పలువురు సిపిఐ నాయకులు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు. స్థానిక నాయకులు రాచబంటి రాము, హసీన్, కోటేశ్వరరావు, ఉపేందర్, నర్సింహారావు, బాబు, ఏడుకొండలు పాల్గొన్నారు.

## పామాయిల్ డివిజనల్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలి



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్) –** ఈ నెల 8న మండలంలోని నారంవారిగూడెం పామాయిల్ డివిజనల్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా విజయవంతం చేయాలని తెలంగాణ పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కొక్కెరపాటి పుల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారుగా 60 వేల మెట్రిక్ టన్నుల క్రూడ్ పామాయిల్ ఉత్పత్తి అవుతున్న నేపథ్యంలో అశ్వారావుపేట, అప్పారావుపేట ఫ్యాక్టరీ ల పరిధి లోనే ముడి ఫామ్ ఆయిల్ శుద్ధి కర్మాగారం( రిఫైనరీ) ఏర్పాటు చేయడం, ఐఐఓపీఆర్ ఆధ్వర్యంలో పరిశోధన కేంద్రం ఏర్పాటు, ఆయిల్ పామ్ బోర్డు ఏర్పాటు, ఆఫ్ టైప్ మొక్కల బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించడం ప్రధాన సమస్యలు పరిష్కారించాలంటే ఆయిల్ ఫెడ్ పై శాంతియుత పోరాటమే శరణ్యం గా భావించడంతో ఆ సంస్థ డివిజనల్ కార్యాలయం వద్ద జరుగనున్న ధర్నా చేపట్టడం జరుగుతుందని అయిన తెలిపారు. ఈ ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీరామ భజన మందిరంలో సాయంత్రం అన్నదానం



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు పట్టణంలోని రెండవ వార్డులో గల శ్రీరామ భజన మందిరం పాత ఇల్లందు లో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని ఈ సందర్భంగా సాయంత్రం 8 గంటల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని భక్తులు అందరూ పాల్గొని శ్రీరామ కళ్యాణ అన్నప్రసాద తీర్థములను పుచ్చుకొని వెళ్లవలసిందిగా దసరా ఉత్సవ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. 42 సంవత్సరాల నుండి శ్రీరామ భజన మందిరం పాత ఇల్లందు లో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ సంవత్సరం కూడా శ్రీరామ భజన మందిరం పాత ఇల్లందు నందు శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ సందర్భంగా ఆదివారం రాత్రి 08:00 నుండి అన్నదాన కార్యక్రమం శ్రీ రామ భజన మందిరము, పాత ఇల్లందు నందు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందీ భక్తులను వారు కోరారు.

## బకాయి పడ్డ ట్రై కార్ రుణాలు ఇవ్వాలి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** గిరిజనులకు బకాయి పడ్డ రూ 219 కోట్ల ట్రైకార్ రుణాలు వెంటనే ఇవ్వాలని గిరిజన సమైక్య కార్యవర్గ సభ్యుడు గుగులోతు .రామచందర్ ప్రభుత్వాన్ని శనివారం డిమాండ్ చేశారు. ఈనెల 7న జరిగే చలో గిరిజన సంక్షేమ భవన్ ముట్టడిని జయప్రదం చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. ట్రై కార్ 2019. 2021 సంవత్సరంలో మంజూరై చెక్కులు సిద్ధం చేసి ,బ్యాంకు ఖాతాలో డబ్బులు పడని, లబ్ధిదారులు, తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హైదరాబాద్ ఈనెల 7న చలో గిరిజన సంక్షేమ భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పేరుతో ,నూతన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ప్రారంభించడం పట్ల అనేక అనుమానాలు, కలుగుతున్నాయి అన్నారు. గత ప్రభుత్వం ట్రై కార్ సంస్థ ద్వారా 2019,2021 సంవత్సరంలో గిరిజన యువతి, యువకుల నుండి వేలాది దరఖాస్తులను తీసుకొని, అందులోనుండి 30 వేల మందికి రుణాలను మంజూరు చేస్తూ, లబ్ధిదారులుగా గుర్తించిందన్నారు. వీరి బ్యాంక్ ఖాతాలో జమ చేయడానికి రూ 219 కోట్ల చెక్కులను సిద్ధం చేసి, క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని ,హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని అన్నారు. 30 వేల మంది గిరిజన యువతీ, యువకులకు రుణాలను మంజూరు చేసి, లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు వేయకుండా, రద్దు చేయాలని, ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో జమ చేయకుండానే, హడావిడిగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టడం, లబ్ధిదారిలో తీవ్ర ఆందోళన కలుగుతుందని అన్నారు. ఈనెల 7న హైదరాబాద్ లో జరిగే చలో గిరిజన సంక్షేమ భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రైకార్ లబ్ధిదారులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

## 50 తునికాకుల కట్టకు రూ.3ల 31 పైసల రేటు ఖరారు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి గిరిజనులు రెండవ పంటగా భావించే తునికాకు సేకరణ విషయంలో అఖిలపక్ష పార్టీ ల తునికాకు గుత్తేదారుల మధ్య శనివారం మండల పరిధిలోని చెట్టుపల్లి గ్రామంలో చర్చలు జరిగాయి. 50 తునికాకుల కట్టకు రూ 3ల 31 పైసలుగా రేటు నిర్ణయించారు. కళ్ళేదారుల కమిషన్ హ్యాండ్లింగ్ చార్జీలు గత సంవత్సరం కంటే 10 శాతం పెంచడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ రేటు గుండాల, సాయినపల్లి, కాచనపల్లి, చెట్టుపల్లి, గంగారం, నీలాద్రిపేట, సుదిమళ్ల, కంబాలపల్లి, ధనియాలపాడు, కొమరారం, యానంబైల్, పాల్వంచ వైల్డ్ లైఫ్ యూనిట్లలో వర్తిస్తుందని నిర్ణయించారు. ఈ చర్చల్లో తునికాకు గుత్తేదారులు రమేష్ రెడ్డి, ముంతజిమ్‌లు సయ్యద్ అజ్జు, కుద్దూస్, తునికాకు పోరాట కమిటీ అధ్యక్షులు గుంపిడి వెంకటేశ్వర్లు, కన్వీనర్ చిన్న చంద్రన్న, సిపిఐ నాయకులు రేసు ఎల్లయ్య, వాగబోయిన రమేష్, షాహిద్, గడ్డం శ్రీనివాస్, దశరథ్, న్యూ డెమోక్రసీ నాయకులు ఆవునూరి మధు, ముక్తి సత్యం, కోరం సీతారాములు, బట్టు సురేష్, తుడుం దెబ్బ నాయకులు కోడం వెంకటేశ్వర్లు, ప్రజాపంథా (మాస్ లైన్) నాయకులు నాయిని రాజు, కొమరం శాంతయ్య, తెల్లం రాజు, జగన్, చంద్రన్న వర్గం నాయకులు బానోత్ ఉక్లా, కొమరం సత్యనారాయణ ,సిపిఎం నాయకులు రేపాకుల శ్రీనివాస్, ప్రతిఘటన పార్టీ నాయకులు సైదులు, ఎమ్మార్పీఎస్ నాయకులు బొమ్మెర సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె





**రూ.1.82కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ పనులు ప్రారంభం**

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** అశ్వారావుపేట మండలంలో ఎస్సీ సబ్ ప్లాన్ రూ.1,82,50,000ల నిధులతో అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం ప్రారంభించారు. అచ్యుతాపురం ఎస్సీ కాలనీ, నారంవారిగూడెం ఎస్సీ కాలనీలలో రూ.40లక్షలతో మంజూరైన సిసి రోడ్లకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని ముఖ్యంగా పేద మధ్య తరగతి ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. త్వరలోనే నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ప్రతి గ్రామానికి అందిస్తామని పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించి తన ద్వారా మెరుగైన వైద్యం అందిస్తానని భరోసా ఇచ్చారు. కొత్తమామిళ్ళవారిగూడెం బాబుజగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ శ్రీధర్, ఏ ఈ అక్షిత, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల స్పెషల్ అధికారి ప్రదీప్ కుమార్, పంచాయతీరాజ్ మండలాధికారి సోయం ప్రసాద్, మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, మిండా హరి, వేల్పుల సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లు చంద్రశేఖర్, వేముల నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు దారబోయిన వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చర్మకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** చర్మకారుల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చదలవాద సూరి అధ్యక్షతన జరిగిన మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని చర్మకారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలవల చంద్రశేఖర్, సింగరేణి లైజన్ ఆఫీసర్ కొత్తగూడెం, ముఖ్యఅధితిగా హాజరు ప్రసంగించారు. డా. బాబు జగ్జీవన్ రామ్ సుధీర్ఘకాలం రాజకీయం జీవితం గడిపి, తను కొవ్వొత్తిలాగ కరిగిపోతు దళితుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయులు అని కొనియాడారు. డా.బి.ఆర్.అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని పూర్తిగా పార్లమెంట్ లో అమలు జరిగే విధంగా కృషి చేసిన వ్యక్తి అని అన్నారు.. కార్మిక చట్టాలను,ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,హరిత విప్లవం,రైల్వేలో దళితులకు అవకాశాలు,రక్షణ శాఖలో అనేక సవరణలు, దేశ ఉప ప్రధానికి వన్నె తెచ్చిన వ్యక్తిగా భారతదేశ చరిత్ర లో సువర్ణ అధ్యాయాన్ని లిఖించారన్నారు. ఈ కార్యక్రమం లో డా.జీ.యస్.ఆర్.ట్రస్ట్ కో ఆర్డినేటర్,మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ,జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మేదుగు జోగారావు,ఏజెన్సీదళిత హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు బొమ్మెర శ్రీనివాస్,ఆటో యూనియన్ నాయకులు కనకం సూరి,నరాల రాజేష్, దూడపాక శివ ప్రసాద్,పెద్దపుడి రాము,పెట్టల సతీష్,పెద్దపడి నాగేంద్ర బాబు,ఇనపనూరి బాబు,ఆముదాల ప్రసాద్,గడ్డపర్ల శ్రీను,జైదా వెంకన్న,అంబాల శ్రీను,బోట్ల శ్రీను,కుంపటి నాగరాజు,బండి పెల్లి కిరణ్,కందె మహేష్ తదితరులు పాలుగోన్నారు.

## బాలుర హాస్టల్‌లో ఉచిత వైద్య శిబిరం



**టేకులపల్లి సూర్య (మేజర్‌న్యూస్)–** మండల కేంద్రమైన టేకులపల్లి లోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్ లో సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి. కందుల దినేష్ నేతృత్వంలోని వైద్య బృందం శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎవరైనా వ్యాధులకు దూరంగా ఉండాలంటే, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం , చక్కటి పోషకాహారం తీసుకోవడం ,ఆరోగ్యకరమన్నారు. చక్కటి పరిశుభ్రమైన అలవాట్లు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. చర్మ సంబంధితమైన వ్యాధులు ఉన్న పిల్లల బట్టలు, డెటాల్ లో ఉతికి బాగా ఎండకు ఎండిన తర్వాతనే ఉపయోగించాలని ,ఒకరు వాడిన బెడ్ షీట్స్, టవల్స్ ,బట్టలు ,ఎట్టి పరిస్థితుల్లో మరొకరు వాడరాదని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి దేవా, రమేష్ బాబు ,రాంబాబు ,ప్రసన్న, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎంతో విశిష్టత కలిగిన శ్రీ సీతారామ కళ్యాణ ముహూర్తం

## వెల్లడించిన సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ

**ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్)-** ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ నవమి నాడు దేశవ్యాప్తంగా అత్యంత వైభఓపేతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవమునకు చెందిన ముహూర్తం ఎంతో విశిష్టత కలిగి ఉంది. జగత్ ప్రభువైన శ్రీ సీతారామచంద్రమూర్తి చైత్ర శుద్ధ నవమి నాడు పునర్వాసు నక్షత్ర నాలుగవ పాదంలో కర్కాటక రాశిలో కర్కాటక లగ్నంలో జన్మించాడు. దేవుని కళ్యాణం గాని, అవతార పురుషుని కళ్యాణంగాని వారి జన్మదినం నాడే నిర్వహిస్తారు. లోక కళ్యాణం కోసం నిర్వహించే సీతారాముల కళ్యాణం జగత్ కళ్యాణంగా ప్రసిద్ధిగాంచింది. చైత్ర మాస శుక్లపక్షంలో నవమి తిధినాడు అభిజ్ఞ లగ్నంలో నిర్వహించే స్వామివారి కల్యాణానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. సూర్యుడు ఉదయించుచున్న లగ్నమునకు నాలుగవ లగ్నమనాకు అభిజిన్న లగ్నం అంటారు. ఈ అభిజిన్ లగ్నం సర్వ దోషములను నశింపజేయను. సర్వ శుభకాల్యములకు శుభ ప్రధమైనదని శాస్త్రం చెబుతున్నది. ఈ సంవత్సరంలో ఏప్రిల్ 6వ తేదీ ఆదివారం శ్రీరామనవమి పర్వదినమున మీనం సూర్యోదయ లగ్నం అవ్వడం వలన మీనం నుండి నాలుగవ లగ్నమైన మిధున రంగంలో కళ్యాణం నిర్వహిస్తారు. ఒకవేళ సూర్యోదయ లగ్నం మేషం అయితే కర్కాటక లగ్నం అభిజిత్ లగ్నం అవుతుంది. పండుగలు తిధి పేరు ఉండటంవల్ల ఆ తిదికి గల ప్రాధాన్యతను బట్టి ఆ పర్వదినమును ఆ తిదినాడు జరుపుకోవాలని స్పష్టం అవుతున్నది. వినాయక చవితి,శ్రీరామనవమి, శ్రీకృష్ణాష్టమి, నాగుల చవితి ,నాగుల పంచమి, సుబ్రహ్మణ్య స్వష్టి, ముక్కోటి ఏకాదశి పర్వదినముల పేర్లలో తిధి ఉండడం గమనించవలసిన విషయం. ఏ రోజైనా సూర్యోదయ సమయానికి గల తిథికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. సూర్యోదయానికి శుభ తిధి ఉంటే దాన్ని అమృత ఫలంగా భావిస్తారు. సూర్యోదయానికి అశుభ తిది ఉంటే దోషప్రదంగా భావిస్తారు. శ్రీరామనవమిలో తిది ఎంతో ప్రాధాన్యత కనబరుస్తుంది. చైత్ర మాసం శుక్లపక్షంలో సూర్యోదయ సమయానికి నామమి ఉంటేనే ఆరోజు సీతారామ కళ్యాణాన్ని నిర్వహిస్తారు. సూర్యోదయ సమయానికి అష్టమి ఉండి ఆ తర్వాత నవమి వచ్చినప్పటికీ దానిని దోష ప్రధంగా భావించి ఆరోజున కళ్యాణం నిర్వహించబడదు. ఒకవేళ తర్వాత రోజు సూర్యోదయానికి నవమి లేకపోయినప్పటికీ దశమి ఉన్నప్పటికీ ఆ రోజును శ్రీరామ నవమిని పర్వదినంగా భావించి కళ్యాణం నిర్వహిస్తారు. శ్రీ స్వామి వారు పునర్వసు నక్షత్రంలో జన్మించినప్పటికీ ఆ నక్షత్రంలోనే కళ్యాణం జరపడం సాధ్యం కాదు. ఈ సంవత్సరం ఆదివారం పూర్వసు నక్షత్రం ఉదయం 10 గంటల వరకు ఉన్నందువల్ల పుష్యవి నక్షత్రంలో కళ్యాణం జరుగుతుంది. హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీ రామచంద్ర మూర్తి జన్మించినప్పుడు ఆయన జాతక చక్రం చక్రంలో ఐదు గ్రహాలు ఉచ్చ స్థానంలో ఉన్నాయి. ఎవరి జాతకంలోనైనా నవగ్రహాలలో ఐదవ గ్రహం ఉచ్చ స్థానంలో ఉంటే అవతార పురుషులుగా, లోక నాయకుడిగా రాణిస్తారు. ముహూర్తం అనగా 48 నిమిషాల కాలం. ఏదైనా ఒక శుభకార్యాన్ని శుభముహూర్తంలో నిర్వహించడం వల్ల రెండు లాభాలు కలుగుతాయి. ముహూర్త బలమున ఆ శుభకార్యము ఎటువంటి ఆటంకాలు లేకుండా శుభప్రదంగా పూర్తి అవుతుంది. ఆ ముహూర్త లగ్నానికి గల గ్రహగతులను బట్టి తర్వాత కాలంలో కూడా శుభ ఫలితాలు కలుగుతాయి.

# సామాజిక న్యాయ ఉద్యమ కెరటం బాబు జగ్జీవన్ రామ్ : బనాతి మోజేష్



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).** స్వాతంత్ర పోరాటయోధుడు సామాజిక న్యాయ ఉద్యమ కెరటం బాబూజీ జగ్జీవన్ రావు జీవితం అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత విమోచన సమితి రాష్ట్ర కార్యదర్శి బనాతి మోజేష్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ చిన్నప్పుడు హై స్కూల్ లో విద్యాభ్యాసం చేస్తున్నప్పుడు పాఠశాలలో మంచినీళ్ల కుండ లోని నీళ్లను అంటరాని వారిని తాగనిచ్చేవారు కాదని ఒకవేళ తాగితే ఆ కుండలో నీళ్లను ఎవరు తాగే వారు కాదని, మరో కొత్త కుండను తెచ్చి పెట్టేవారని దీంతో తెచ్చిన ప్రతి కుండను జగ్జీవన్ రామ్ పగలగొట్టేవాడని తెలిపారు. దీంతో ఆ పాఠశాల హెడ్మాస్టర్ అందరికీ ఒకే మంచినీళ్ల కుండను పెట్టారని తెలిపారు, అప్పుడే అంటరానితనం సమసిపోయి సామాజిక న్యాయం జరగాలని ఆయన పోరాడారని తెలిపారు. సామాజిక న్యాయ ఉద్యమం, వ్యవసాయ పురోగతికి, దేశానికి ఆయన చేసిన కృషికి గౌరవ సూచికంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న బాబూజీ జగ్జీవన్ రామ్ జయంతి రోజున కేంద్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించినదని, ఈ రోజున దేశమంతుట ఆయన జయంతిని సమానత్వ దినోత్సవం గా జరుపుకుంటామని ఆయన తెలిపారు. బీహార్లో 1886 ఏప్రిల్ 5న జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన రాజకీయవేత్త అని పార్లమెంట్లో 40 ఏళ్ల పాటు వివిధ వివిధ మంత్రి పదవులలో పనిచేశాడని తెలిపారు. దేశానికి ఉప ప్రధానిగా పని చేశాడని 1935లో అంటరాని వారికోసం సమానత్వం కోసం ఒక సంస్థను ఏర్పాటు చేసి ఆ సంస్థ ద్వారా 14 మంది రిజర్వుడు స్థానాలలో పోటీ చేయించి అందరిని గెలిపించిన మహోన్నత రాజకీయ వేత్త అని ఆయన కొనియాడారు. భారత ప్రభుత్వం భారత తపాలా బిళ్ళ మీద బాబూజీ చిత్రపటాన్ని అచ్చు వేయించారని తెలిపారు. భారతదేశానికి మొట్టమొదటి ప్రధానిగా ఉన్న నెహ్రూ ప్రభుత్వంలో క్యాబినెట్ పదవిని అలంకరించాడని ఇందిరా గాంధీ ప్రభుత్వంలోనూ ముఖ్యమైన క్యాబినెట్ పదవులలో పని చేశాడని తెలిపారు. ఆ తర్వాత ప్రధానిగావున్న మురార్జి దేశాయ్ క్యాబినెట్ లోను కీలకమైన క్యాబినెట్ మంత్రిగా పనిచేశాడు అని తెలిపారు. మహాత్మా గాంధీతో సైతం పరిచయం కలవాడని ఆయన అన్నారు. 1971లో పాక్ ఉద్యమం జరిగిన సమయంలో దేశానికి రక్షణ శాఖ మంత్రిగా పనిచేసాడని ఆ సమయంలోనే పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ ఏర్పడిందని తెలిపారు. చిన్నప్పుడే తండ్రి చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందులమధ్య పెరిగిన జగ్జీవన్ రామ్ చాలా కష్టపడి చదివి దేశం గర్వించదగ్గ స్థాయిలో ఉన్నాడని ఆయన అన్నారు. ఆయన విద్యాభ్యాసాన్ని, ఆయన జీవితాన్ని, ఉన్నత పదవులు పొందిన విధానాన్ని, స్వాతంత్ర సమరంలో పోరాడిన తీరుతెన్నులను, దేశానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఆయన నుండి స్ఫూర్తిని పొందాలని ఆయన కోరారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## నివాళులర్పించిన వనమా రాఘవేందర్



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** దేశానికి ఎంతో సేవ చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ అన్నారు. శనివారం స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కేటిపిఎస్ అంబేద్కర్ సెంటర్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, డిష్ నాయుడు, మల్లెల రవిచంద్ర, దాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాష్, భూక్య చందు నాయక్, సమ్మయ్య గౌడ్, పట్టణ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, బిఆర్ఎస్ వి పట్టణ అధ్యక్షులు దుర్గాప్రసాద్, బేతంశెట్టి విజయ్, ఎంపీటీసీ గురువయ్య, పునుకుల ఉదయ్, కుంపటి శివ, కంచర్ల రామారావు, వెంకటనారాయణ, కాపు సంఘం ప్రెసిడెంట్ రంగయ్య, పత్తిపాటి శ్రీను, బొల్లోరు గూడెం కొండలరావు, తెలంగాణ నగర్ గిరి, జెక్కుల వెంకటేశ్వర్లు, తెలంగాణ రవి, నవభారత్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన నీతి ఆయోగ్ సంస్థ డైరెక్టర్

## ఉపాధి హామీ పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ఆదివాసిలు ఏర్పాటు చేసిన బ్యాంబో క్లస్టర్ ను సందర్శించిన డైరెక్టర్







**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** చంద్రుగొండ మండలంలో (ఎన్ఆర్జిఎస్) ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనులను న్యూఢిల్లీ నుంచి నీతి ఆయోగ్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ దేవి ప్రసాద్ పరిశీలించారు. శనివారం మండల పరిధిలోని తిప్పనపల్లి, చంద్రుగొండ, బెండలుపాడు, గ్రామాల్లో చేపట్టిన పనులను డిఆర్డిఏ పిడి విద్య చందనతో కలిసి ఆయన పరిశీలించారు. ముందుగా తిప్పనపల్లి గ్రామంలో ఎనర్జీల ద్వారా ఏర్పాటు చేసిన కోళ్ల ఫామ్ ను, నర్సరీని సందర్శించారు. కోళ్ల పెంపకం ద్వారా ఎలాంటి లబ్ధి పొందుతున్నారని లబ్ధిదారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నర్సరీని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. చంద్రుగొండలో నిర్మించిన బిగ్ ఇంకుడు గుంతలను, రెవిన్యూ ప్లాంటేషన్స్ పరిశీలించారు. అక్కడి నుంచి బెండలపాడు గ్రామంలోని ఆదివాసీలు ఏర్పాటుచేసిన బ్యాంబో క్లస్టర్ ను ఆయన సందర్శించారు. క్లస్టర్ లో గల యంత్రాలను వాటితో తయారు చేసిన కొన్ని వెదురు ఉత్పత్తులను పరిశీలించారు. ఆదివాసీలు ఉత్పత్తి చేసిన వస్తువులను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసి అభినందించారు. అలాగే ఉత్పత్తుల తయారీలో మరింత శిక్షణ అవసరం ఉందని వాటికి కావాల్సిన శిక్షణను త్వరగా పొందాలన్నారు. అలాగే వెదురుతో తయారు చేసిన ఉత్పత్తులను మార్కెట్లో అమ్మేందుకు ప్రభుత్వం కూడా సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన తెలిపారు. రైతులు కూడా ఉపాధి హామీ పథకం ద్వారా తమ పొలాల్లో చెరువులు, కుంటలు, తవ్వించుకొని నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే మునగ సాగు ద్వారా కూడా అధిక లాభాలు పొందుచున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, జిల్లా ఎనర్జిఎస్ అధికారులు, మండల పంచాయతీ అధికారి ఖాన్, గ్రామపంచాయతీ కార్యదర్శి రోహిత్, బ్యాంబో క్లస్టర్ చైర్మన్ వీసం నాగభూషణం, వైస్ చైర్మన్ మల్లం కృష్ణయ్య, క్లస్టర్ సభ్యులు బొర్రా సురేష్,వర్స శ్రీను, మల్లం వెంకటేష్, పద్దం రమేష్, రవి, సైదులు, మల్లయ్య, పోడియం నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌ను సన్మానించిన నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్న్యూస్)-** కొత్తగూడెంకు చెందిన న్యాయవాది మెండు రాజమల్లు కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా నియామకం అయిన సందర్భంగా రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి కొత్తగూడెం కార్యాలయంలో శనివారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూగర్ సెక్రెటరీ షరీఫ్,ప్రముఖ సీనియర్ న్యాయవాది రజాక్,వ్యాపారవేత్త కాశి, అన్వర్, జమాల్, షమీం, కైసర్ పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్‌ని కలిసిన మాజీ మంత్రి వనమా

## ఈనెల 27న వరంగల్లో జరిగే బహిరంగ సభ పై చర్చలు



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 27వ తేదీన వరంగల్లో జరిగే బిఆర్ పార్టీ మహాసభ సందర్భంగా ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మాజీ ముఖ్యమంత్రి కేసీర్ ను శనివారం మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసారు. అనంతరం ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరుగు బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ గురించి ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేల తో సమావేశమైన మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ ఇంజినీర్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి

## మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) – ఇందిరమ్మ ఇండ్ల తనిఖీలు నిర్వహించేదుకు గాను ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా నియమిస్తున్న అసిస్టెంట్ ఇంజినీర్ ఉద్యోగాలకు అర్హులైన నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్ ఇంజనీరింగ్ డిగ్రీ అర్హత కలిగి 18 నుండి 44 సంవత్సరాల వయస్సు లోపు కలిగి ఉన్నవారు ఈ ఉద్యోగాలకు అర్హులు అని పేర్కొన్నారు. మెరిట్ ఆధారంగా నియామకాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ ఉద్యోగాల్లో మెరిట్ సాధించిన వారికి నెలకు రూ 33,800 లు వేతనం చెల్లించడం జరుగుతుందని ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 11వ తేదీలోపు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి అని కోరారు.గూగుల్ ఫారం, ఇతర వివరాలకు 8520860785 అనే నంబరుకు సంప్రదించాలని కోరారు.

# పెండింగ్ డిఏలు నగదు రూపంలో చెల్లించాలి

## సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ జేఏసీ పోరాటానికి సిద్ధం

## రాష్ట్ర జేఏసీ చైర్మన్ మరేం జగదీష్ ,కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు వెల్లడి





పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– దీర్ఘకాలంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సెంట్రల్ జేఏసీ చైర్మన్ ఏలూరు శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పాల్వంచ పట్టణంలోని సుగుణ గార్డెన్స్ లో రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ఉద్యోగుల గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయులు కార్మికులు, పెన్షనర్లు సమస్యలు అలాగే ఉన్నాయని వాటిని రాష్ట్ర ప్రభుత్వం 56 సమస్యలను దీర్ఘ కాలిక సమస్యలుగా గుర్తించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.2023 జనవరి1 ఉద్యోగుల పెండింగ్ డిఏలు నగదు రూపంలో చెల్లించాలి. ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. లేకపోతే జిల్లా కేంద్రాలలో సదస్సులు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తులు జరుపుతామని రాష్ట్రస్థాయి మహాధర్నా కార్యక్రమాలను చేపడతామని జేఏసీ త్వరలో పోరాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారుప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాజు టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అమరనేని రామారావు, కంచర్ల సాయి భార్గవ్, చైతన్య ,పిఆర్టియు జిల్లా కార్యదర్శి రవి, తదితర ఉద్యోగులు నాయకులు పాల్గొన్నారు.

# రామం భజే ఆడియో క్యాసెట్ విడుదల చేసిన కలెక్టర్

## శ్రీ సీతారామచంద్ర స్వామి చరిత్ర పాటలు




భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)– దేశ విదేశాల నుండి శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకునే భక్త జనానికి వినుల విందైన సంగీతంతో పాటు, మైమరిపించే గానామృతంతో భక్తజనం పులకించడానికి ఎన్నిసార్లు విన్న తనివి తీరని రామాయణ గాథ భద్రాచల సీతారామ చంద్ర స్వామిదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఆర్ మ్యూజికల్స్ సంస్థ వారు రూపొందించిన రామం భజే ఆడియో పాట సిడిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి చరిత్ర ఎన్ని సార్లు చదివినా, పాటలు విన్న తనివి తీరదని, అటువంటి శ్రీ సీతారామచంద్ర స్వామిని కొలుస్తూ ఆయన చరిత్రను పాట రూపంలో రూపొందించి భక్తుల దరికి చేరడంలో కృషిచేసిన ఏఆర్ మ్యూజికల్స్ సంస్థ సభ్యులకు ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ మ్యూజిక్ అధ్యక్షులు శ్రీరామ్, రమేష్, హరినాథ్, సభ్యులు రచయిత మూర్తి, గాత్రం అరుణ రామ్, సంగీతం దేవి ప్రేమ్, వీరభద్రరావు, లక్ష్మి శివరాంజీ, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అందిస్తున్న బియ్యంలో రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంత?

## అంతా రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందని ప్రజలను మోసం చేస్తున్నారు

## బిజెపి మండలాధ్యక్షుడు తాటికొండ శ్రీనివాసచారి



ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) – పేదలకు అందిస్తున్న బియ్యం కేవలం రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందని కేంద్ర ప్రభుత్వం ఏమి ఇవ్వటం లేదని ప్రజలను మోసం చేస్తున్నారని బిజెపి మండలాధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్ చారి అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ గిరిజన సహకార సంస్థ లో పేదలకు అందించే బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న బియ్యం కేంద్రం వాటా రూ 40లుగా రాష్ట్రం కేటాయిస్తున్న వాట రూ 10 లుగా ఇస్తున్నప్పటికీ రాష్ట్ర వాటా పూర్తిగా మేము ఇస్తున్నామని రాష్ట్ర ప్రజలను ఎప్పటికప్పుడు తప్పుదారి పట్టిస్తూనే ఉందని కరోనా కాలం నుండి పేద ప్రజలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మేమే ఇస్తున్నామని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ప్రధాని మోడీ ప్రభుత్వం ,పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టిన, రాష్ట్ర ప్రభుత్వం మేమే ఇస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ఏమి ఇవ్వటం లేదని చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో కేంద్ర ప్రభుత్వం వాటా ఎంత రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంత అనేది ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. సాధ్యం కాని ఆరు గ్యారెంటీలతో ప్రజలను ప్రలోభ పెట్టి కాంగ్రెస్ గద్దెనెక్కిందని గత కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఏమీ వరగలేదని ఇప్పుడు కూడా అంతేనని కావాలనే ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా అధ్యక్షులు పూనెం వెంకటేష్ కొమరం లక్ష్మయ్య సతీష్ బొమ్మల సంజీవ్ గొగ్గల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగ్జీవన్ జయంతి వేడుకలు




కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి సమాజాన్ని సమానత్వ బాటలో నడిపించిన గొప్ప నేత. ఆయన దళితుల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడారు. పార్లమెంటులో నాలుగు దశాబ్దాలకు పైగా కొనసాగిన ఆయన రాజకీయ జీవితం భారత రాజకీయం, సామాజిక న్యాయం, వ్యవసాయ రంగం,రక్షణ రంగాలలో చిరస్మరణీయమైనది. రక్షణ మంత్రిగా 1971లో పాకిస్థాన్‌తో యుద్ధంలో విజయానికి మార్గదర్శిగా నిలిచారు. వ్యవసాయ మంత్రిగా గ్రీన్ రివల్యూషన్‌ను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన జీవితం నిరీక్షణలో ఉన్నవారికి ఆశాజ్యోతి. ప్రతి న్యాయవాది సమాజంలో సామాజిక న్యాయం సాధనలో భాగస్వామిగా మారాలన్నది జగ్జీవన్ గారి సందేశం అన్నారు, ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు జె గోపికృష్ణ, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, క్రీడల సాంస్కృతిక కార్యదర్శి ఉప్పు అరుణ్, కోశాధికారి కే చిన్నికృష్ణ గ్రంథాలయ కార్యదర్శి, మాలోత్ ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు ఆర్ . వెంకటరత్నం జివికె మనోహర్ రావు, ఎస్వి రామారావు, జి రామ్మూర్తి, మల్లెల ఉషారాణి, జై పద్మనాభం, మునిగడప వెంకటేశ్వర్లు, పి నాగేశ్వరరావు, టి శివారెడ్డి, బండ్ల రాజశేఖర్, ఎస్ ప్రవీణ్ కుమార్, పాల రాజశేఖర్ వై నాయుడు, మేకల దేవేందర్, వడ్లకొండ హరి, డి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# చిరుమల్ల బ్రిడ్జి పటిష్టతపై నిర్లక్ష్యం తగదు

## వర్షాకాలం కోతకు గురైన బ్రిడ్జిలు, రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

## వర్షాకాలం వరద గండంతో కోతకు గురవుతున్న స్పందించని ప్రభుత్వం

## రెండు నెలల్లో వర్షాకాలం ప్రారంభమవుతున్న ప్రారంభం కాని పనులు

## వెంటనే బ్రిడ్జి పనులు ప్రారంభించాలి

## సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న



కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్ ) – చిరుమల్ల బ్రిడ్జి పటిష్టతపై నిర్లక్ష్యం తగదని వర్షాకాలం మొత్తం వరద గండంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మరో రెండు నెలల్లో వర్షాకాలం ప్రారంభమవుతున్న నేటికీ పనులు ప్రారంభించలేదని వెంటనే బ్రిడ్జి పనులు ప్రారంభించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కోతకు గురైన బ్రిడ్జిని సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిడ్జికి వరద తాకిడి లేకుండా కరకట్ట నిర్మాణం చేయాలని బ్రిడ్జి కోతకు గురైన ప్రాంతంలో పటిష్టం పరిచేలా తక్షణమే నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం ఇంతవరకు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. గత వర్షాకాలంలోనే వర్షాలు పడుతున్న కొద్ది మట్టి కొట్టుకుపోయి తెగిపోతుంటే కొత్తగా మట్టి ఇసుక బస్తాలు పోసి చేతులు దులుపుకున్నారే తప్ప ముందు చూపుగా ఎండాకాలంలో లోనే పనులు ప్రారంభించి వర్షాకాలంలోపు పనులు పూర్తి చేసి ముగించాలనే ముందుచూపు లేదని ప్రజల గోడును పట్టించుకునే నాథుడు కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని బంగారు గూడెం సమీపంలోని బ్రిడ్జి, సమత్ బట్టుపల్లి పంచాయితీ బూడిద వాగు బ్రిడ్జిలు వర్షాకాలం వరదలకు కోతకు గురయ్యాయని వీటిపట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వ్యక్తం చేస్తుందని వాటి మరమ్మత్తుల ఊసే ఎత్తడం లేదని వారన్నారు. ఎన్నికలలో కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు దండుకున్న నాయకులు ఈరోజు ఎక్కడికి వెళ్లారని వారు దుయ్యబట్టారు. తక్షణమే బ్రిడ్జి పనులను ప్రారంభించకుంటే ఆయా గ్రామాల ప్రజలను సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ కొమరం కాంతారావు, మండల కమిటీ సభ్యులు సర్ప సత్యం, కొమరం మల్లక్క, పదం బాబూరావు, నరసింహారావు, పద్దం గణేష్, లక్ష్మయ్య, ఉంగయ్య, సతీష్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రామవరం కార్మిక వాడలలో మంచినీటి ఎద్దడికి చర్యలు తీసుకోవాలి

### సూపర్వైజర్‌కి వినతిపత్రాన్ని అందించిన సిపిఐ నాయకులు



**కొత్తగూడెంఅర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** రామవరం కార్మికవాడలో గత వారం రోజుల నుండి సింగరేణి మంచినీళ్లు రాక కార్మిక వాడల్లో మంచినీటి ఎద్దడి నెలకొందని తక్షణమే మంచినీటి ఎద్దడికి సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకొని ,రామవరం ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, జిల్లా నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు సింగరేణి అధికారులకు విజ్ఞప్తి చేశారు. శనివారం రామవరం సివిల్ డిపార్ట్మెంట్లో సూపర్వైజర్ షరీఫ్ కి ఆ ప్రాంత ప్రజలతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికవాడలోని సింగరేణి కార్మికులు, రిటైర్డ్ కార్మికుల కుటుంబాలు, ఇతర కుటుంబాలు గత వారం రోజుల నుండి సకాలంలో మంచినీళ్లు అందగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే చర్యలు చేపట్టి రోజు రెండు పూటలా మంచినీళ్లు అందించాలని ఆయన కోరారు. మోటార్లు రిపేర్ అయినా సందర్భంలో యాజమాన్యం స్టాండ్ బై మోటార్లను ఏర్పాటు చేసుకుంటే ఇలాంటి పరిస్థితి రాదని, తక్షణమే స్టాండ్ బై మోటార్లను ఏర్పాటు చేసుకొని మంచినీటి సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపాలని ఆయన కోరారు. అలాగే త్రీ ఇంక్లైన్ ప్రాంతానికి సంబంధం లేకుండా రామవరం ప్రాంతానికి గతంలో మాదిరిగా మంచినీళ్లు అందిస్తే అందరికీ సరిపోను నీళ్లు అందుతాయని ఆయన విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంపై స్పందించిన సూపర్వైజర్ మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన మంచినీళ్లు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని సకాలంలో మంచినీళ్లు అందుతాయని ఆయన హామీ ఇచ్చారని వారు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో ఉన్నదాసు గడ్డ టు శాఖ కార్యదర్శి సూరి మేని జనార్ధన్, బయన ఈశ్వరయ్య ,పదవ వార్డు శాఖ సభ్యులు కుమార్ ,దివాకర్, ఉప్పతల శ్రీను, గంగరాజు ,శంకర్, మహిళా నాయకురాలు ముద్దం మార్తమ్మ, బెల్లం బేబీ, ఏకాంత, బత్తుల పద్మ, కాపు అంజమ్మ ,విజయ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సిఎంఓను అభినందించిన ఏఐటీయుసి నాయకులు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో సి.ఎం.ఓ గా పదవీ బాధ్యతలు చేపట్టిన డా. కిరణ్ రాజ్ కుమార్‌ని ఏఐటియుసి నాయకులు శనివారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ క్రమంలో ప్రధాన ఆసుపత్రి అభివృద్ధికి కృషిచేయాలని, కార్మికులకు , రోగులకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని కోరారు. అందుకు యూనియన్ పరంగా కావాల్సిన సహాయ సహకారాలు అందించడానికి ఏఐటీయూసీ ఎల్లవేళలా సిద్ధం అని నాయకులు తెలిపారు. అందుకు తనవంతుగా కృషి చేస్తానని సి.ఎం.ఓ యూనియన్ నాయకులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి, రామ్మోహన్, మాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జిని కలిసిన కొత్తగూడెం బార్ కార్యవర్గం



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం పోర్ట్ పోలియో జడ్జి, జస్టిస్ సూరేపల్లి నందను బార్ కార్యవర్గం శనివారం మర్యాదపూర్వకంగా కలిసి న్యాయమూర్తుల నియామకం, ఇతర సమస్యలపై విన్నవించారు. హైకోర్టు జడ్జి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జనపరెడ్డి గోపికృష్ణ, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, కోశాధికారి కనకం చిన్నికృష్ణ, గ్రంథాలయ కార్యదర్శి మాలోత్ ప్రసాద్, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి ఉప్పు అరుణ్, పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీలో కేంద్ర సహకారమే ఎక్కువ

### అత్త సొమ్ము అల్లుడు దానం అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరు

### రేషన్ దుకాణాలలో నరేంద్ర మోడీ బొమ్మ పెట్టాల్సిందే

### బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్‌న్యూస్)–** తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీలో కేంద్రాన్నిదే పాత్ర ఎక్కువగా ఉందని, అందుకు ప్రధానమంత్రి మోడీ బొమ్మను ప్రజా పంపిణీ బ్యానర్లో పెట్టాలని బిజెపి మండల అధ్యక్షుడు గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం శ్రీనగర్ కాలనీలోని రేషన్ షాప్‌ను సందర్శించి లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ సొమ్మొకడిది సోకొకడిది అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని పేద ప్రజలకు ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1కిలో మాత్రమే ఇస్తుందని తెలిపారు. నిధులు కేంద్రానివి అయితే సోకులు మాత్రం తెలంగాణ రాష్ట్రానివిగా అన్నట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ వాడవాడలా కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు జోరుగా ప్రచారం చేసుకుంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని అయన ఖండించారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల బియ్యాన్ని ఉచితంగా అందిస్తుంది కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ మాత్రం అందుకు భిన్నంగా తామే పూర్తిగా భరిస్తున్నట్టు మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రేషన్ పథకం కోసం కేంద్ర రూ 10 వేల కోట్లు ఖర్చు చేయడం అక్షర సత్యమని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పే మాటలు చూస్తే పనులకు పొంతన లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే 10 వేల కోట్లు భారిస్తుందని బహిరంగ సభలో చెప్పడం సిగ్గుచేటని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం భద్రాచలం వస్తున్న సందర్భంగా లబ్ధిదారులతో భోజన కార్యక్రమం నిర్వహించడం అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన చందంగా ఉందని ఆయన తెలిపారు. మహిళలకు ఇస్తానన్న రూ 2500, వృద్ధులకు రూ 4 వేలు, రైతు బంధు రైతు రుణమాఫీ ఇప్పటికి ప్రజలకు చేరలేదని అన్నారు. శ్రీరాముడి కళ్యాణ పట్టాభిషేకానికి వస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి శ్రీరాముడు మంచి బుద్ధిని ప్రసాదించి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా దీవించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు. రావుల రాము కవిత రమాదేవి. కళ తదితరులు పాల్గొన్నారు.

# వికే–7 ఓసి, సత్తుపల్లి ఓసి–3 బ్లాకులను సింగరేణికే కేటాయించాలి : సిఐటీయు




**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** వికే–7, కోయగూడం ఓసి–3 బ్లాకులను సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నడిపించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న బ్లాకులను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వకూడదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ – సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ అధ్యక్షన జరిగిన పివికే గని పిట్ మీటింగ్ లో నరసింహారావు మాట్లాడుతూ సింగరేణి సంస్థకు కొత్త బ్లాకులు కేటాయిస్తే నే సంస్థ మనుగడ కొనసాగుతుందన్నారు. సత్తుపల్లి ఓసి త్రీ ప్రాజెక్టును టెండర్లలో అవంతిక అనే ప్రైవేటు వారికి పోయిన విషయం విధితమే. దానిని వారు చేపట్టడానికి ఉన్న ఆటంకం, తీసిన ఓబీని పోయటానికి స్థలం లేదు. చుట్టూ సింగరేణి స్థలం మాత్రమే ఉన్నది. ఆ స్థలాన్ని కాజేయటానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నట్టుగా తెలుస్తున్నది. కాబట్టి సింగరేణి స్థలం ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు వారికి ఇవ్వకుండా ఉంటే ఆ బ్లాకు మనకే వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో సింగరేణి స్థలాన్ని ప్రైవేటు వారికి అప్పగించవద్దు అని కోరారు. కోయగూడెం ఓసి త్రీ బ్లాకు 1/70 యాక్ట్ లో ఉన్నది. అది చేపట్టడానికి కేవలం ట్రైబల్ సొసైటీలు కానీ, ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి కానీ చేపట్టడానికి మాత్రమే అవకాశం ఉంది. దీనిపై కోర్టులో కూడా కేసు నడుస్తుంది. ఆ బ్లాక్ కు ఉన్న ఆటంకాలు తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నట్టుగా తెలుస్తుంది. చట్ట ప్రకారం ఆ బ్లాకు మనకే వచ్చే అవకాశం ఉంది. కాబట్టి సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఆ బ్లాకును సింగరేణికి వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని కోరుతున్నామన్నారు.నైనీ ప్రాజెక్టు, పూసపల్లి ఓసి, వీకే సెవెన్ ఓసి లకు పర్మిషన్లు వెంటనే వచ్చేందుకు చొరవ చూపాలి.వి కే –7 ఓసి, పూసపల్లి ఓసి లో బొగ్గు వెలికితీత పనులు సింగరేణి పర్మినెంట్ కార్మికుల ద్వారానే చేపట్టాలని అన్నారు. జెన్కో ట్రాన్స్కో వారు బకాయి పడ్డ రూ 35 వేల కోట్లను రాబట్టి సింగరేణి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి వెంటనే ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొత్తపల్లి రమేష్ బాబు, బ్రాంచి నాయకులు నాజర్, పి.వి. లక్షీనారాయణ, బి.మధు, బాలాజీ, హరీష్ పాల్గొన్నారు.

# అకాల వర్షానికి నీళ్ల పాలైన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

### నష్టపరిహారానికి గురైన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ఇటీవల కురిసిన అకాల వర్షానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో మొక్కజొన్న, వరి, మిర్చి పంట రైతులను ఎంత నష్టం జరిగిందో పరిశీలించి సత్వరమే రైతులను ఆదుకోవాలని, పరిహారాన్ని వెంటనే చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు.రైతులు ఆరుగాలం కష్టపడి ఎండనక ,వాననక కష్టపడి చేతికి వచ్చిన పంట చేజారిందని బాధల్లో ఉన్న రైతులకు, తీవ్ర నష్టం వల్ల మనస్థాపానికి గురై అనేక సమస్యలకు లోనవుతున్న రైతులకు అండగా ప్రభుత్వం నిలబడాలన్నారు. వ్యవసాయ అధికారులు వెంటనే నష్టపరిహారాన్ని ఎంతవరకు నష్టం జరిగిందోపరిశీలించి నష్టపరిహారం వెంటనే ప్రభుత్వం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా రైతులు సమయానికి కరెంటు లేకపోయినా అందుబాటులో రైతులకు బోరు ద్వారా నీరు అందకపోయినా కష్టపడి పంటలను పండించి వారి కుటుంబంతో పాటు ప్రజలకు కూడా పంటలను అందించే విధంగా కృషి చేస్తున్న రైతులకు ప్రభుత్వం ఆసరాగా నిలబడాలని ఆయన అన్నారు. పంట చేతికి వచ్చిందని సంతోషంగా ఉన్న సమయంలో ప్రకృతి వైపరీత్యం వల్ల భారీ వర్షం కురవడం వల్ల తీవ్ర పంట నష్టం వాటిల్లిన తీరు చూస్తుంటే నష్టం వాటిల్లిన రైతుల కంటనీరు పెడుతుంటే అట్టి బాధలను మరిచే విధంగా ప్రభుత్వం అండగా నిలబడాలని ఆయన అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే తొందరపాటు నిర్ణయాలతోరైతులు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి అనాలోచిత పద్ధతులకు రైతులు చేయకూడదని అన్నవరపు కనకయ్య రైతులను కోరారు.పంట నష్టపరిహారం చెల్లించే విధంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.జిల్లా వ్యాప్తంగా పంట నష్టం అంత వాటిలిందో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తామని ఆయన అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నష్టపోయిన పంటలకు ప్రత్యక్షంగా పర్యటనలు చేసి, పరిశీలించి,నష్టపరిహారం చెల్లించే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రైతులతో మాట్లాడి పంట నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కోరారు.

# జిల్లాలో అకాల వర్షాలకు దెబ్బ తిన్న పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలి

### సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్




కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)- ఇటీవల జిల్లా వ్యాప్తంగా కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులకు చేతికొచ్చిన పంటలు నేలమట్టం అయ్యాయని సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణంలో జరుగుతున్న మార్పుల వలన వర్షాకాలం, ఏసంగి పంటలు అతివృష్టి, అనావృష్టి వల్ల దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టాలను చవి చూస్తున్నారన్నారు. అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి జిల్లాలో ఇప్పటికే కోతకు వచ్చి కళ్లాలలో నిలిచిపోయిన వరి, మిర్చి, మొక్క జొన్న పంటలు నీటి పాలు అయ్యాయని, రైతులు సర్వస్వం కోల్పోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. నష్టపోయిన పంటలకు మిర్చికి క్వింటాలుకు 25 వేలు, వరి, మొక్క జొన్నలకు క్వింటాకు రూ 30 వేలు చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చే నష్ట పరిహారం విషయంలో నిబంధనలను సడలించాలన్నారు.

# పదవ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం




పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్)- స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్‌లో శనివారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక సందర్భంగా విద్యార్థుల ఆనందం, భావోద్వేగం మిళితమైన అపురూప క్షణాలను అందరూ ఆస్వాదించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జి భాస్కరరావు, ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఎదురు అయ్యే ప్రతి సవాలను అవకాశంగా మార్చుకొని తమ కల లను నిజం చేసుకోవాలని, తమకున్న క్రమశిక్షణ ధైర్యం సమర్థత విజయానికి మార్గదర్శకాలు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకుంటూ ఈ పాఠశాలలో పొందిన జ్ఞానం తమకు భవిష్యత్తులో మార్గ నిర్దేశం చేస్తుందని ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎప్పటికీ గుర్తుండి పోతుందని,ఈ పాఠశాలతో ఏర్పడిన అనుబంధం, పొందిన విద్య విలువలు ఆటలు పరీక్షల ఒత్తిళ్ల టీచర్ల శిక్షలు మరచిపోలేని మధురస్మృతులు గా మిగిలిపోతాయని భవిష్యత్తుకు బలమైన పునాదులు అవుతాయని భావోద్వేగంతో తెలియజేసినారు. ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి... పాట ప్రదర్శన ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురి చేసినది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రామవరం అంబేద్కర్ భవన్లో ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)- పట్టణపరిధిలోని రామవరంలోని మాదిగ సంక్షేమ సంఘం(అంబేద్కర్ భవన్) ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత బరిగెల భూపేష్ కుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ బీహార్ రాష్ట్రంలోని చాంద్వా గ్రామంలో ఏప్రిల్ 5 ,1908 వ సంవత్సరంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి భారతదేశ ఉప ప్రధానమంత్రిగా పనిచేస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లు సాధించడం జరిగిందన్నారు . జగ్జీవన్ రావ్ 1935 లో అఖిల భారత అణగారిన వర్గాల కూటమి ఏర్పాటు చేశారని, 1936 నుండి 1986 వరకు భారత పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించి ప్రపంచ రికార్డు సృష్టించారని,అందుకే బాబు జగ్జీవన్ రావు కి భారతరత్న ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న, జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య , ఇండిగపల్లి శంకర్, కూరగాయల శ్రీనివాస్,కొత్తూరు మదనయ్య , ఓడ్దారి హరిబాబు, జనగం రాజయ్య,కే. నర్సయ్య, మాటేటి అంజయ్య, నమిల్ల మధు, తిప్పారం ఎల్లయ్య, రామచందర్,బిర్రు శ్రీను, ఎస్.కె నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# వైభవముగా 7వ రోజు శ్రీదేవి వసంత నవరాత్రులు



పాల్వంచ రూరల్, సూర్య(మేజర్ న్యూస్)- మండలపరిధిలోని కేశవాపురం- జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో మార్చ్ 30న ప్రారంభమైన శ్రీ అమ్మవారి "వసంత నవరాత్రోత్సవముల"లో భాగంగా 7వ రోజు పూజా కార్యక్రమములు వైభవముగా నిర్వహించారు. ఉదయం 5.00 గం.ఎలకు సుప్రభాత సేవ, ప్రాత: కాలర్చన, శ్రీచక్రార్చన, సూర్యనమస్కారములు, మూలమంత్ర అనుష్ఠానం, చండీసప్తశతీ పారాయణము, హోమములు, జపములతో పాటు ప్రత్యేకంగా శనివారం సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామివారికి ఆకుపూజ, నవగ్రహ పూజ మరియు పాశుపత మృత్యుంజయ హోమము అనంతరం 2.30 గం.ఎల నుండి మల్లెపూలతో "లక్షకుసుమార్చన", శ్రీ లలితాస హస్రనామహవనము నిర్వహించబడినవి. రాత్రి 7.30గం?లకు నీరాజన మంత్రపుష్పము అనంతరం తీర్ధ ప్రసాద వితరణ జరుపబడును. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, అర్చకులు, ఋత్విక్కులు, సిబ్బంది పాల్గొన్నారు.

### పెద్దమ్మతల్లిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి సూరేపల్లి నందా

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)నకు శనివారం ఉదయం తెలంగాణ హైకోర్టు జడ్జి సూరేపల్లి నందా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి పూజల అనంతరం వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదంను అందించారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేట్ డే వేడుకలు






### అలరించిన చిన్నారుల అద్భుత నృత్యాలు


పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - పాల్వంచ నెహ్రూనగర్ లోని నారాయణ పాఠశాలలో ఈ కిడ్స్, ఈ చాంప్స్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు పాఠశాల ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిదులుగా నారాయణ విద్యా సంస్థల ఖమ్మం జోన్ ఏ.జీఎం యోగ రాంకీ, పాల్వంచలోని ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ కిరణ్ కుమార్, ఈ-చాంప్స్ ఆర్ అండ్ డి హెడ్ స్వాతి లక్ష్మి, హెచ్.ఆర్ సతీష్ లు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం సాంస్కృతిక కార్యాక్రమాలను ప్రారంబించారు, ఈ సందర్భంగా చిన్నారులు హుషారుగా తమ అద్భుత నృత్య ప్రదర్శనలతో ఆహుతులను విశేషంగా అలరించారు. అనంతరం ఈ కిడ్స్ నుండి ఈ చాంప్స్ కు మరియు 5వ తరగతి నుండి 6వ తరగతికి వెళ్లుచున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పొందైటప్పుడు ధరించే ప్రత్యేక దుస్తులు ధరింప చేసి, మెడల్స్ తో సన్మానించి, అనంతరం గ్రాడ్యుయేషన్ పట్టాలను ముఖ్య అతిధుల చేతుల మీదుగా చిన్నారులకు అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి నారాయణ పాఠశాలల ఖమ్మం ఏ.జీఎం యోగ రాంకీ మాట్లడుతూ విద్యార్థులు విత్తనం లాంటివారని, తల్లితండ్రులు నారాయణ పాఠశాల అనే మంచి భూమిలో నాటారని, ఎంత పెద్ద చెట్టు అయిన వాటి వేర్లు ముఖ్యమని అలాగే చిన్నారుల పునాదులు నారాయణ పాఠశాల వాతావరణంలో ఉండడం వలన, వారి మెదడు నిండా అక్షర జ్ఞానంతో పాటు దయ, జాలి, మంచి-చెడు, ప్రేమ-జాలి గుణాలను నేర్చుకోవడం వలన, వారి పునాదులు బలంగా ఉన్నందున మా నారాయణ విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని తెలిపారు. ముఖ్య అతిధి డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ప్రాథమిక విద్య ఎంతో కీలకమైనది అని, విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో విద్యను అభ్యసించి ఉన్నత సానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ చాంప్స్ ఆర్ అండ్ డి హెడ్ స్వాతి లక్ష్మి మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఎల్.ఎస్.ఆర్.డబ్ల్యు స్కిల్స్ మీద ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి విద్యార్థి లిజనింగ్, స్పీకింగ్, రీడింగ్, రైటింగ్ లో పరిపూర్ణ వంతులుగా సిద్దం చేస్తామని, తమ కరిక్కులంలో ప్రతి ఒక్క పర్వ దినాన్ని నిర్వహించి వాటిలో విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొనేలా పొందుపరిచామని తెలిపారు. విద్యార్థులు ఎంత క్రమ శిక్షణతో ఉంటారో వారి భవిష్యత్తు అంత ఉన్నతంగా ఉంటుదన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఆర్ సతీష్, ఈ-చాంప్స్ కోఆర్డినేటర్ వినోద, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ నీలిమ,ఈ-టెక్నో ఏ.డి రామకృష్ణ, ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ రుచిత శ్రీ , ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ పద్మ , మల్లేష్, వినయ్, ఏ.వోహూ వీర తదితరులు పాల్గొన్నారు.

# సబ్లీజ్ పేరుతో సింగరేణి సంస్థ ఆదాయాన్ని గండి

### ఇదేమిటని ప్రశ్నించిన వారిపై ఎదురు దాడి

### సంస్థ షాపింగ్ రూముల లీజు హోల్డర్లపై చర్యలు తీసుకోవాలి

### సామాజిక కార్యకర్త జగదీష్



కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)- పారిశ్రామిక కేంద్రమైనకొత్తగూడెం పట్టణంలోని ఎం జి రోడ్డులో గల సింగరేణి కంపెనీకి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ లీజుకు తీసుకొని వ్యాపారులు సింగరేణి కొచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే కూలీలైన ప్రాంతానికి సంబంధించిన ఒకటో నెంబర్ షాపు ను గతంలో ఒక హోటల్ యజమాని లీజుకు తీసుకున్నారు. లీజుకు తీసుకున్న యజమాని అనతి కాలంలోనే వ్యాపారం చేయలేక సదరు షాపును వేరే వారికి సబ్లీ కు ఇచ్చు కున్నారు. ఈ విషయాన్ని గమనించిన కూలీలనికి చెందిన సామాజిక కార్యకర్త జగదీష్ ఈ విషయంపై సింగరేణి సంస్థకు చెందిన జనరల్ మేనేజర్లకు, ఎస్టేట్ అధికారులకు వినతిపత్రం రూపంలో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని నా వినతిపత్రంలో కోరారు. ప్రస్తుతం ఈ షాప్ నాగేశ్వరరావు పేరిట నమోదు చేయబడి ఉందని తెలిపారు. తెలిసిన సమాచారం ప్రకారం, నాగేశ్వరరావు వ్యాపారం చేయలేక వేరే వ్యక్తికి కిరాయికి ఇచ్చుకున్నారని ఇకపై ఈ షాప్ నిర్వహించేందుకు చేతకాదని, తద్వారా ఆయనను అర్హత లేనివారిగా పరిగణించ చాలని ఆ వినతి పత్రంలో కోరారు. అంతేకాకుండా, ఆయన ఈ షాప్‌ను తాను నడపకుండా ఇతరులకు అధిక అద్దెకు కుదించినట్టు సమాచారంతో ఇది నైతికంగావ్యాపార పరంగా కూడా సరైన చర్య కాదు జగదీష్ ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, దయచేసి మీరు వెంటనే తగిన చర్యలు తీసుకుని, షాప్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని, అర్హులైన వారికి పారదర్శకంగా వేలం విధానం ద్వారా కేటాయించాలని మనవి. ఇది న్యాయంగా ఉండటమే కాకుండా, నిజంగా అవసరమున్న వారికి అవకాశాన్ని కల్పించాలని కోరారు.